


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 24-02-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 162 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### నేటి నుండి మూడురోజులపాటు జరగనున్న పెట్టుబడుల సదస్సుకు

# సర్వం సిద్ధం




- ఉపరాష్ట్రపతి, ఏపీ సీఎం చంద్రబాబు హాజరు
- 60 దేశాల నుండి వ్యాపారదిగ్గజాల రాక
- డెలిగేట్ల మనసు దోచేలా ఆతిథ్యం
- పూర్తి ఏర్పాట్లను పర్యవేక్షఇంచిన ఏపీ మంత్రులు, అధికారులు

విశాఖ సిటీః ఆర్థిక రంగంలో ఏపీలో నూతనోత్సాహాన్ని నింపేలా వ్యవసాయం, పరిశ్రమలు, సేవలు మూడు రంగాలూ మూడు పూవులు ఆరు కాయలుగా విలసిల్లేలా వాటి నుంచి లాభాల తేనెను జుర్రుకునేలా దార్శనికతతో ఏర్పాటు చేస్తున్న భాగస్వామ్య సదస్సుకు విశాఖ వైదికైంది. మన వనరులను ఆవిష్కరిస్తూ, మనదైన ఆతిథ్యాన్ని రుచి చూపిస్తూ, ఈ నేలతో అనుబంధాన్ని పెంచుకోమని అతిధులకు ఆత్మీయ ఆహ్వానం పలికేందుకు మరోసారి విశాఖ సిద్ధమైంది. 50 దేశాల ప్రతినిధులు, 18 దేశాల వాణిజ్య మంత్రులు, 10మంది అంబాసిడార్లు, జపాన్, కొరియా దేశాల నుంచి ప్రత్యేకంగా పారిశ్రామిక బృందాల, దేశ విదేశాల నుంచి సుమారు 2వేల మంది ప్రతినిధులు సదస్సుకు హాజరయ్యే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు గావించారు. దీనికోసం పది ఎకరాల విస్తీర్ణంలో సమావేశ మందిరాలు, చర్చలు జరిపేందుకు ప్రత్యేక గదులు, ఒప్పందాలు కుదుర్చుకునేందుకు వేదికలు, జాతీయ అంతర్జాతీయ మీడియా కోసం కంప్యూటర్లు, ఇంటర్‌నెట్ సౌకర్యంతో పాటు అన్ని రకాల వసతులు కల్పిస్తున్నారు.

**డెలిగేట్ల మనసు దోచేలా ఆతిథ్యం**

విదేశీ ప్రతినిధుల మనసు దోచేలా ఆతిథ్యాన్ని అందించేందుకు జిల్లా యంత్రాంగం భోజన, వసతి, రవాణా, సాంస్కృతిక తరువాయి 2లో






స్మార్ట్ సిటీ విశాఖలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సుకు ఏర్పాటైన ముఖద్వారం, ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి అమర్‌నాథ్ రెడ్డి, జిల్లా అధికారులు

### కెనడా, భారత్ కలిసి

# ఉగ్రవాదంపై పోరాడాలి

**ప్రాంతీయ సమగ్రతను సవాలు చేస్తే సహించం**

**ద్వైపాక్షిక చర్చల్లో మోదీ, ట్రూడో**



దిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీ, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో సమావేశమయ్యారు. ద్వైపాక్షిక చర్చల అనంతరం ఇరువురు నేతలు సంయుక్త మీడియా కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. కెనడా, భారత్ రెండు దేశాలకూ ఉగ్రవాద ముప్పు పొంచి ఉందని మోదీ అన్నారు. ఇరు దేశాలు కలిసి ఉగ్రవాదంపై పోరాడాలని పేర్కొన్నారు. అలాగే తమ దేశ సార్వభౌమత్వాన్ని, ప్రాంతీయ సమగ్రతను సవాలు చేసే వారిని ఏమాత్రం సహించబోమని మోదీ నొక్కి చెప్పారు. ఖలిస్థాన్ ఉగ్రవాది జస్పాల్ అత్వాల్‌ను ట్రూడోతో విందుకు ఆహ్వానించిన నేపథ్యంలో మోదీ పరోక్ష వ్యాఖ్యలు చేశారు. రాజకీయ లక్ష్యాల కోసం మతాన్ని దుర్వినియోగం చేయడాన్ని ఏమాత్రం ఆమోదించబోమని, అలాంటి వాటికి ఇక్కడ స్థానం లేదని మోదీ వెల్లడించారు. ప్రత్యేక ఖలిస్థాన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్న సిక్కు ఉగ్రవాదులకు కెనడా ఆశ్రయమిస్తోందని భారత్ ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది.

ఈ సమావేశంలో ట్రూడో మాట్లాడుతూ.. ఇరు దేశాల మధ్య భాగస్వామ్యం కొనసాగాలని కోరుకుంటున్నానని అన్నారు. వాణిజ్య సహకారంలో కెనడాకు భారత్ నమ్మకమైన భాగస్వామి అని, సరిహద్దులు దాటి కొత్త వ్యాపార అవకాశాల కోసం ఎదురుచూస్తున్నామని చెప్పారు. భారత్ కెనడాకు సహజమైన తరువాయి 2లో

## ప్రతినిమిషం అప్రమత్తంగా ఉండాలి

**సదస్సు ఏర్పాట్లపై అధికారులకు కలెక్టర్ సూచన**



విశాఖపట్నంః సిఐఐ భాగస్వామ్య సదస్సుకు సిద్ధమౌతున్న నగరంలో ఏర్పాట్లపై స్పష్టత కోసం శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రవీణ్ కుమార్ సమావేశం నిర్వహించారు. ప్రతి నిముషం అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సిఐఐ పేరుతో గ్రూపును ఏర్పాటు చేశామని, అధికారులంతా సమన్వయంతో పని చేయాలని కోరారు. మెసేజ్‌లపై వెంటవెంటనే స్పందించాలని ఆదేశించారు. అతిధులు బసచేసిన హొటళ్ల వద్ద శానిటేషన్, లైటింగ్ తదితర సౌకర్యాలకు అంతరాయం కలగకుండా చూడాలన్నారు.. పోలీసులు తమ డ్యూటీలు సక్రమంగా నిర్వహించాలన్నారు. అత్యవసర వైద్యం కోసం అంబులెన్స్ తదితర రవాణా సౌకర్యాలు సిద్ధంగా వుంచాలన్నారు. మీడియా రూంకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని చేరవేయాలన్నారు. అరకు కాఫీ,లేపాక్షి, జీసీసీ, చేనేత వస్త్రాలు, పర్యాటకం తరువాయి 2లో

### కులరాజకీయం

# భయంకరమైనది

- రైతన్నని విస్మరిస్తున్నారు
- రాజకీయాలను మార్చాల్సిన బాధ్యత ప్రజలదే
- పార్టీ విధివిధానాలు ప్రకటించిన కమల్



చెన్నై : కుల రాజకీయాల కంటే మనం అలవాటు పడిన రాజకీయాలు, అత్యంత భయంకరమైనవి, ప్రమాదకరమైనవని ప్రముఖ సినీ నటుడు, మక్కళ్ నీది మయ్యం పార్టీ అధ్యక్షుడు కమల్‌హాసన్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన కమల్ తమ పార్టీ విధి విధానాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం రాజకీయ వ్యవస్థ ప్రమాదకరంగా మారిపోయందన్నారు. ఓటరు నోటు తీసుకొని వేయడం ప్రజాస్వామ్యాన్ని రాజకీయ నాయకుడికి అమ్మడమేనని అన్నారు.

ఖద్దరు వేసిన వాడే రాజకీయ నాయకుడు అనే భ్రమలో ప్రజలు ఉన్నారని వారిని చైతన్య వంతులని చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నాడు. ప్రస్తుత పార్టీలు, నాయకులు తరువాయి 2లో

## ఉన్నవన్నీ సాధించేవరకూ పోరాట పంథా

**ఏపీ రాజధానిపై బీజేపీ కీలక నిర్ణయం**



అమరావతి: రాష్ట్ర విభజన సమయంలో పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన హామీలు, విభజన చట్టంలో పేర్కొన్న అంశాలు ఆంధ్రుల హక్కు అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. చట్టంలో ఉన్నవన్నీ సాధించేవరకూ విశ్రమించేది లేదని స్పష్టంచేశారు. అమరావతిలోని ఉండవల్లిలో ముఖ్యమంత్రి నివాసం వద్ద గ్రీవెన్స్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విభజన హామీలను నెరవేర్చడం కేంద్ర ప్రభుత్వం బాధ్యత తరువాయి 2లో




## ప్రజా సంక్షేమానికే పెద్దపీట



అమరావతి: 2018-19 రాష్ట్రబడ్జెట్‌లో ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు ఏపీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు కొత్త పథకాలను బడ్జెట్‌లో ప్రవేశపెడతామన్నారు. తన నివాసంలో ఆర్థిక శాఖ అధికారులతో 2018-19 బడ్జెట్ కసరత్తుపై యనమల సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సంక్షేమం, వ్యవసాయం, యువత, మహిళలు, విద్య, గ్రామీణాభివృద్ధి తదితర అంశాలకు ప్రాధాన్యం కల్పిస్తున్నట్టు చెప్పారు. వ్యవసాయంలో అభివృద్ధి రేటు బాగుందని, పారిశ్రామిక రంగం, సేవా రంగాల్లో వృద్ధిరేటు పెరిగితే రాష్ట్రానికి ఆదాయం పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

### కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా

## ఆధునిక, సాంకేతిక సదుపాయాలు

- కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా వివిధ రకాల సేవలు
- దేశంలోనే ప్రథమంగా ఏర్పాటు
- 26వ తేదీన ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభం
- రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం: జివిఎంసి ప్రధాన కార్యాలయంలో రూ.120 కోట్లతో ఏర్పాటు చేసిన ఆధునిక, సాంకేతిక సదుపాయాలు దేశంలోనే ప్రప్రథమమని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఫిబ్రవరి 26వ తేదీ సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతులమీదుగా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను జాతికి తరువాయి 2లో

## కేన్సర్ వ్యాధిని మొదటి దశలోనే గుర్తిస్తేనే మరణాలు తగ్గించే వీలుంది

### సినీ నటి రమ్యశ్రీ వెల్లడి ...

### ఈ నెల 25 న సబ్బవరం మండలం మొగలిపురంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు




పెందుర్తి : కేన్సర్ వ్యాదిని సకాలంలో గుర్తిస్తే మరణాలు సంఖ్య గణణీయంగా తగ్గించే అవకాశం ఎక్కువగా ఉందని సినీ నటి, రమ్య హృదయాలయ పొండేషన్ వ్యవస్థాపక రాలు రమ్యశ్రీ అన్నారు. ఆమె విశాఖపట్నం జిల్లా సబ్బవరం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ నేటి సమాజంలో అనేక మంది కేన్సర్ వ్యాదితో భాదపడుతూ మృతి చెందడం తనకు ఏంతో కలసి వేసిందన్నారు. తమ కుటుంబంలోనే ఓ చిన్నరిని కేన్సర్ వ్యాది బలిగొందన్నారు. ఈ కేన్సర్ అనే మహమ్మరి నుంచి కొంత మందినైనా కాపాడలనే ఆకాంక్షతో తాను రమ్య హృదయలయలం పొండేషన్ ఏర్పాటు చేసి కేన్సర్ బారిన ప్రజలకు చికిత్సలు చేయించడం ... ప్రజలు కేన్సర్ వ్యాది బారిన పడకుండా ఉచిత వైద్యా శిభిరాలు ఏర్పాటు చేసి కేన్సర్‌ను మొదటి దశలోనే గుర్తించే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దినిలో భాగంగా ఈ నెల 25 ఆదివారం సబ్బవరం మండలం, మొగలిపురం గ్రామంలో ఉన్న రామాలయం వద్ద ఉదయం 8 గంటల నుంచి ఉచిత వైద్యా శిభిరం ఏర్పాటు చేసానన్నారు. ఈ శిభిరానికి కేన్సర్ వ్యాది నిపుణులతో పాటు అనేక మంది వైద్యా నిపుణులు తరలి వస్తున్నారన్నారు. ఈ వైద్యా శిభిరానికి అందరూ పాల్గొని తమ తమ ఆరోగ్య సమస్యలు పరిష్కరించుకోవలని ఆమె ప్రజలకు పిలుపు నిచ్చారు.



## సంతాన లక్ష్మికి పంచామృతాభిషేకాలు

విజయనగరం: ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో గల అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో సంతాన లక్ష్మికి పంచామృతాభిషేకాలు గావించారు. శుక్రవారం ఉదయం దేవాలయం ప్రధాన అర్చకులు అంపోలు నరసింహాచార్యులు ఆధ్వర్యంలో చామర్తి రమేష్ తదితరులు వేదమంత్రాల నడుమ సంతానలక్ష్మికి స్నపనము, అభిషేకము, అర్చన గావించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్త దుర్గాబాలాజీ మరియు ఉమాదేవి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

### మాతృభాషా పరిరక్షణకు

## సమిష్టి కృషి అవసరం

విజయనగరం: మాతృభాషా పరిరక్షణకు తల్లిదండ్రుల కృషి కూడా చాలా అవసరమని మహారాజా ప్రభుత్వ సంస్కృతకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పెన్నేటి స్వప్నహైందవి అన్నారు. కళాశాలలో జరిగినఅంర్జాతీయ మాతృభాషా దినోత్సవం లో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన వక్తృత్వ, వ్యాసరచన. పద్యపఠన పోటీల్లో విజేతలకు జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు బొద్దుల నర్సింగరావు బహుమతిప్రదానం చేశారు. ఏ ఆశయంతో మహ రాజులు కళాశాలను ఏర్పాటు అది నెరవేర్చే దిశగా తన వంతు కృషి చేస్తానన్నారు. ద్విశతావధాని మరడాన శ్రీనివాసరావు సంస్కృ తాంధ్ర భాషల అధ్యయనం ఆవశ్యకతను తెలిపారు. సభలో ముఖ్యఅతిధి బొద్దుల నర్సింగరావు,డాక్టర్ పెన్నేటి స్వప్నహైందవి, పి.వి.నర్సింహ రాజు, దవళ విశ్వేశ్వర రావు,నాలుగెస్సుల రాజు, గురుప్రసాద్, హృశికేషం తదితరులను సత్కరించారు.

## విజ్ఞాన వినోదాల సమ్మేళనం ఇంద్రజాలం

విజయనగరం: విజ్ఞాన వినోదాల సమ్మేళనం ఇంద్రజాలం అని జిల్లా గ్రంథాలయసంస్థ ఛైర్మన్ బొద్దుల నరసింగరావు అన్నారు. ఈ నెల 23వ తేదీ ప్రపంచ ఇంద్రజాల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఉదయం ఎలయన్స్‌క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో గీతాంజలి పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ పిసి సర్కార్(సీనియర్) తనకు ఏడు తరాలు ముందుగా వారసత్వంగా వస్తున్న ఇంద్రజాల రంగంలో రాణించి భారతదేశ ఖ్యాతిని ఖండాం తరాలలో విస్తరింపచేసారని, ఇంద్రజాల రంగం నుండి పద్మశ్రీ పురస్కారం అందుకున్న ఒకేఒక కళాకారుడు అని అన్నారు. 2010వ సంవ త్సరంలో సర్కార్‌పై గౌరవార్ధం భారతప్రభుత్వం ఐదురూపాయల తపాలా బిళ్ళకూడా విడుదల చేసిందని అన్నారు. కార్యక్రమంలో తొలుత సర్కార్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం ఇంద్రజాల రంగంలో దీర్ఘ కాలంగా కృషిచేస్తున్న సి.హెచ్.శ్యామ్, శ్రీనివాస పండిట్, ఎస్ కె సలీమ్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎలయన్స్‌క్లబ్ వైసగవర్నర్ సముద్రాల గురుప్రసాద్, తల్లిక్లబ్ అధ్యక్షులు పిన్నింటిసూర్యనారాయణ, వివేకా నంద క్లబ్ అధ్యక్షురాలు గొటేటి హిమబిందు, వనితక్లబ్ అధ్యక్షురాలు ఎం సుభద్రాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాసరావు, ఎస్ గిరిజాప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు హైకోర్టు న్యాయమూర్తుల పర్యటన

విజయనగరం: ఈ నెల 24వ తేదీ శనివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు డాక్టర్ జస్టిస్ సమీమ్ అక్తర్, మరియు హైకోర్టు న్యాయమూర్తి టి.రజని విజయనగరం ఉదయం 9గంటలకు విచ్చేస్తారు. అనంతరం 9గంటలకు జరిగే వర్ఖషాపులో పాల్గొని రాత్రి విజయనగరంలో బస చేసి 25వ తేదీ ఒంటిగంటకు విశాఖ నుంచి హైదరాబాద్ బయలుదేరుతారని ఒక అధికార ప్రకటనలో తెలిపారు.

**మొదటి పేజీ తరువాయి**

### కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా

## ఆధునిక, సాంకేతిక సదుపాయాలు

అంకితం చేయనున్నందున కమాండ్ కంట్రోల్ సెంటర్ పనితీరును ఆయన శుక్రవారం స్థానిక పార్లమెంటు సభ్యుడు డా॥ కె.హరిబాబుతో కలసి పరిశీలించారు. జి.వి.ఎం.సి. కమిషనర్ హరినారాయణన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లక్ష్యాలు, పనితీరును గురించి వివరించారు. ఎక్కడనుంచైనా కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షణ, వివిధ రకాల సేవలను పొందవచ్చునని పేర్కొన్నారు.

రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలోనే వివిధ సేవలు అందించే ప్రథమ నగరంగా విశాఖ గుర్తింపు పొందుతుందని అభిలషించారు. అదేవిధంగా ట్రాఫిక్ నియంత్రణ, ఎన్విరాన్‌మెంట్, స్మార్ట్‌లైట్, స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమాలు, ఇంటెలిజెంట్ బస్ ట్రాన్స్‌పోర్టు సిస్టం, రెవెన్యూ, సిటిజన్ గ్రీవెన్స్ పర్యవేక్షణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. విశాఖ పార్లమెంట్ సభ్యుడు డా॥ కె.హరిబాబు మాట్లాడుతూ ఆకర్షణీయ నగరంగా, స్వచ్ఛ నగరంగా విశాఖ నగరం అంతర్జాతీయ ఖ్యాతినార్జిస్తున్నట్లు వివరించారు.

అనంతరం కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ప్రసంగించారు.

## కెనడా, భారత్ కలిసి ఉగ్రవాదంపై పోరాడాలి

భాగస్వామి అని పేర్కొన్నారు. ప్రజల మధ్య సంబంధాలు బలపరిచే అంశంపై చర్చించినట్లు చెప్పారు. ఇరు దేశాల ఆర్థిక భాగస్వామ్యంతో ఉద్యోగ కల్పన జరుగుతుందన్నారు. రెండు గంటల పాటు జరిగిన మోదీ, ట్రూడో సమావేశంలో ఎనర్జీ కో-ఆపరేషన్ సహా ఆరు ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఇరువురు నేతలు ఉగ్రవాద వ్యతిరేక చర్యలు, తీవ్రవాదం అంశాలతో పాటు వాణిజ్యావకాశాలను పెంచుకునే విషయాలపై చర్చించారు. భారత విదేశాంగ శాఖ మంత్రి సుష్మా స్వరాజ్ కూడా కెనడా ప్రధానితో సమావేశమై ఇరు దేశాల సత్సంబంధాల బలోపేతంపై చర్చించారు.

## నేటి నుండి మూడురోజులపాటు జరగనున్న పెట్టుబడుల సదస్సుకు సర్వం సిద్ధం

విందు కార్యక్రమాలను అడురమ్యంగా ఏర్పాటు చేశారు. లైజన్ అధికారులను నియమించారు. ఎటువంటి ఇబ్బంది, ప్రమాదాలు ఎదురుకాకుండా ఉండేందుకు ముఖ్య అధికారులను నియమించారు. విమానాశ్రయం, రైల్వే స్టేషన్ వద్ద హెల్ప్ డెస్కలను ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సదస్సుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోపాటు ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్ర, రాష్ట్ర మంత్రులతోపాటు పారిశ్రామిక దిగ్గజాలు, సీనియర్ ఐఎఎస్ అధికారులు రానున్నారు. ఈ సదస్సులో 3 లక్షల కోట్లతో 400 ఎంఓలు జరగవచ్చునని అంచనా వేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ సిఐఐ సదస్సు ఏర్పాట్లపై అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సదస్సును విజయవంతం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు.

### ప్రతినిమిషం అప్రమత్తంగా ఉండాలి

శాఖలకు చెందిన ఉత్పత్తులతో ఆకట్టుకునేలా స్టాళ్ళను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులకు, విఐపిలకు ఆహ్వానాలు అందేలా పరిశ్రమల శాఖ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో కమాండ్ కమ్యూనికేషన్ కేంద్రాన్ని టోల్ ఫ్రీ నెంబరును పెట్టాలన్నారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ జి. సృజన, జేసీ-2 డాక్టర్ ఎ. సిరి, సిఐఐ, పోలీసు, జిల్లా అధికారులు హాజరయ్యారు.

## కులరాజకీయం భయంకరమైనది

దేశానికి అన్నం పెట్టే రైతన్నని విస్మరిస్తున్నారని, రైతు ఎలా పోతే నాకేంటి, నాకు ముద్ద దొరికితే చాలని అనుకుంటున్నారని మండిపడ్డారు. మూడు పూటలా కడుపు నిండా తింటున్న నేతలకు తిండి ఎక్కడ నుంచి వస్తుందో తెలియకపోవడం మన దురదృష్టం అంటూ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం సమాజం మురికి కూపంలా మారిపోయిందని, ఆ వాసనకు అలవాటు పడి అదే గొప్ప అని చెప్పుకుంటున్నారని విమర్శించారు.

రాజకీయాలను మార్చాల్సిన బాధ్యత ప్రజల మీద ఉందన్నారు. అందరు కలిసి రాజకీయాలను, సమాజాన్ని శుభ్రం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కుళ్లిపోయిన రాజకీయాలను మార్పు తెచ్చేందుకు తాను సిద్ధం అని అందరూ కలిసి ముందుకు రావాలని కోరారు. మార్పు అనేది ఏ ఒక్కరితోనే రాదని, అందరు కలిసి ముందుకు సాగితేనే సాధ్యం అని కమల్‌హాసన్ అభిప్రాయపడ్డారు.

### ఉన్నవన్నీ సాధించేవరకూ పోరాట పంథా

అన్నారు. హామీల అమలు సాధనలో రెండో ఆలోచనే లేదన్నారు. విభజన హామీలు నెరవేర్చనందువల్లే పోరాట పంథాను ఎంచుకున్నామని సీఎం స్పష్టంచేశారు. ప్రజలకు మెరుగైన సేవలందించడం కోసం కొత్త విషయాలను నేర్చుకుంటూనే ఉంటానన్నారు. రాజకీయ జీవితంలో అన్నీ చూశానన్నారు. ఈ నెల 27 నాటికి తాను రాజకీయాల్లోకి వచ్చి 40 ఏళ్లు అవుతోందని, రాజకీయ జీవితంలో అన్నీ చూశానన్నారు. ఐదు నదుల అనుసంధానం చేసి మహా సంగమం ఏర్పాటుచేస్తామని సీఎం చెప్పారు. మహా సంగమం సాకారమైతే కరవు అనేది ఉండదని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర హక్కుల కోసం పోరాడుతూనే అభివృద్ధిలో దూసుకెళ్తున్నామని సీఎం అన్నారు.

# టీడీపీ దోపిడీ పాలసీ...నిగ్గదీస్తుంది వైసీపీ?

### వైసీపీ రాష్ట్ర సీనియరు నాయకులు బొత్స సత్యనారాయణ




సభలో ప్రసంగిస్తున్న బొత్స... హాజరైన నాయకులు కార్యకర్తలు..

విజయనగరం: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించి,అవినీతి పాలనతో ప్రజాధనం దోపిడీకి పాల్పడుతూ అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వపాలనను ప్రజలకు వివరించాలని వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్లుకు వైసిపి రాష్ట్ర సీనియరునాయకులు బొత్స సత్యనారాయణ సూచన చేసారు.స్థానిక పూల్‌బాగ్‌లోని జగన్నాధ్ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం జరిగిన ఎచ్చెర్ల,పాలకొండ, రాజాంనియోజకవర్గాలపార్టీ బూత్ కన్వీనర్ల శిక్షణ తరగతులలో ఆయన ముఖ్యఅతిధిగాపాల్గొనిప్రసంగించారు.2014 ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన వాగ్దానాలను విస్మరించి ఆర్జనే ద్యేయంగా , అధికారమే పరమావదిగా బావించి ప్రజా సమస్యలను గాలికొదులుతూ ప్రజలకు ద్రోహం చేస్తున్నారని సత్తిబాబు విమర్వించారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా అవసరం లేదని ప్రత్యేక ప్యాకేజీ చాలు అని మొన్నటివరకు చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పుడు మాట మార్చి ప్రత్యేహోదాకోసం పోరాడాలని చెప్పడం ఆయన అవకాశ వాదాన్ని తెలియ జేస్తుందన్నారు. బూత్ కన్వీనర్లుగా ఉన్నవారంతా 2019 ఎన్నికలలో వైసిపిని అధికారంలోకి, జగన్‌ను ముఖ్యమంత్రిగాచేయడమే లక్ష్యంగా పనిచేయాలని సత్తిబాబు కోరారు.వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు కేంద్రప్రభుత్వం ముందు మోకరిల్లి రాష్ట్రప్రజలకు తీరని ద్రోహం చేస్తున్నారని ఆయనవిమర్శించారు.గ్రామ స్థాయిలో గల ఓటర్లను కలిసి ఓట్లు తొలిగింపులు, అనర్హత కలిగిన ఓట్లుతెలుసుకొని వాటిపైపనిచేయాలనిసలహా ఇచ్చారు. వైసిపి కేంద్రపాలకమండలిసభ్యులు తమ్మినేని సీతారాం మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రజా వంచనకు పాల్పడుతుందని ఆయన పాలనలో ఆర్థిక వ్యవస్థ చిన్నాబిన్నంమయిందన్నారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు మాఫియా పాలన ద్వారా పాలన సాగిస్తున్నారని ఆయన ఘాటుగా విమర్శించారు. సాలూరు ఎమ్మెల్యే పి.రాజన్నదొర మాట్లాడుతూ బూత్ కన్వీనర్లు వారి వారి పోలింగ్‌బూత్ పరిధిలలో ఏయే సామాజిక వర్గాలుఉన్నాయో వారి ఓట్లు వివరాలు తెలుసుకొని ఇతర ప్రాంతాలలో కల ఓటర్లను కూడా మనపార్టీ సానుభూతి పరులుగా మార్చుకొని వచ్చే ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచుకోవాలని సూచించారు.పాలకొండ ఎమ్మెల్యే శ్రీమతి వి.కళావతి మాట్లాడుతూ ప్రభుత్వానికి ముగింపు పలకాలని ఆమె బూత్ కన్వీనర్లుకు పిలుపునిచ్చారు.రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు మాట్లాడుతూ బూత్ కన్వీనర్లు గ్రామాలలో వారి పరిధిలో కల ప్రజలను సమీకరించి రచ్చబండ సమావేశాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలన తెలియ జేయాలన్నారు. వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమన కరుణాకరరెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డా॥ వై.యస్.రాజశేఖర్‌రెడ్డి తుది ఊపిరి ఉన్నంతవరకు ప్రజలమద్యనే జీవించి, ప్రజలకొరకే మరణించారని భూమన పేర్కొన్నారు. వైసిపి జిల్లా సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను) మాట్లాడుతూ విజయనగరంను కేంద్రంగా చేసుకొని 2 జిల్లాలలోని 12నియోజక వర్గాల బూత్ కన్వీనర్లుకు శిక్షణ ఇస్తున్నామని , శిక్షణ పొందిన వారు వారి వారి ప్రాంతాలలో పార్టీ విజయానికి కష్టించి పని చేయాలని కోరారు.విజయనగరం పార్ల మెంటు అద్యక్షులు బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ 12 నియోజకవర్గాలలో గల బూత్ కన్వీనర్లుకు పార్టీ ఇస్తున్న శిక్షణ బూత్ కన్వీనర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అరకు పార్ల మెంటు అద్యక్షులు ఎస్ పరీక్షిత్‌రాజు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు మోసపూరిత పాలన ప్రజలకు తెలియ జేయాలని బూత్ కన్వీనర్లును కోరారు.శిక్షణతరగతుల ప్రారంభానికి ముందు పార్టీ పతాకావిష్కరణ జరిగింది. వైసిపి కేంద్రపాలక మండలి సభ్యులు సి.సాంబశివరాజు, మాజీ ఎమ్మెల్యేలు బడ్డుకొండ అప్పలనాయుడు, దర్మాన కృష్ణదాసు, మీసాల నీలకంఠంనాయుడు , పార్టీనేతలు పాలవలస రాజశేఖరం, శ్రీమతి రెడ్డి శాంతి, గొర్లె కిరణ్,అరుణ్‌కుమార్,డా॥ సురేస్ , పిళ్ళా విజయకుమార్, మామిడి శ్రీకాంత్, చనమల వెంకటరమణ అంబళ్ల శ్రీరాములు నాయుడు, కెవి సూర్యనారాయణరాజు, అవనాపు విజయ్, డోల మన్మధకుమార్, కనకల రఘురామారావు, మహంతి గణపతి, పిన్నింటి చంద్రమౌళి,పొట్నూరు వెంకటి,చందక వెంకటరమణ, పిలకా శ్రీను,సుంకరి నారాయణరావు, ముల్లు త్రినాద్,ఒమ్మి శ్రీనువాసరావు, దత్తి సోమునాయుడు, రౌతు చంటి, పైలపెద్ద,ప్రసాదు ప్రభు,కనుగుల రాజా,పతివాడ వెంకటరావు , పృద్వి, రెడ్డి వెంకటేష్. దాడి శ్రీను, తోట మధు తదితరులు పాల్గొన్నారు.

## లిమ్కా రికార్డ్స్ సంచిక ఆవిష్కరణ



చెన్నై : లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ 28వ సంచిక ఆవిష్కరణ జరిగింది. అన్నాసాలైలోని హిగ్గిన్‌బాదమ్స్ దీనికి వేదికైంది. లిమ్కా రికార్డ్స్ ప్రకాశకులు టి.కృష్ణకుమార్ మాట్లాడుతూ... 1990లో దీన్ని నెలకొల్పా మన్నారు. ఇతరులకు స్ఫూర్తి కలిగించేలా ఇందులో అంశాలను పొందు పరుస్తున్నట్లు చెప్పారు. సంచిక ముద్రించిన హెచెట్ ఇండియా మేనేజింగ్ డైరెక్టరు థామస్ అబ్రహాం మాట్లాడుతూ... పాఠకుల అభిరుచికి తగినట్టు ప్రస్తుత సంచికను రూపొందించామని పేర్కొన్నారు. హిగ్గిన్‌బాదమ్స్ డైరెక్టర్ ఎస్.చంద్ర శేఖర్ మాట్లాడుతూ... మన దేశంలో ప్రాచీన పుస్తక విక్రయశాలగా తమ సంస్థను నమోదు చేసినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ముందుగా ఈ బుక్‌లో చోటు సంపాదించిన పలువుర్ని నిర్వాహకులు సత్కరించారు.

# ఆధ్యాత్మిక మార్గాన్ని అలవాటు చేసుకోవాలి

సబ్బవరం: ఆధ్యాత్మిక మార్గాన్ని అలవాటు చేసుకోవాలని వైసీపీ నేతలు అమర్‌నాధ్, కొటాన రాము, అధీప్‌రాజ్ పేర్కొన్నారు. మండలంలోని ఆదిరెడ్డిపాలెం గ్రామంలో శుక్రవారం అభయ ఆంజనేయస్వామి తీర్థ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ తీర్థ మహోత్సవానికి వైసీపీ నేతలు గుడివాడ అమర్‌నాధ్, కొటాన రాము, అధీప్‌రాజ్ పాల్గొని ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక మార్గాన్ని అలవాటు చేసుకోవాలని పేర్కొన్నారు. భక్తి భావం వున్నప్పుడే ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. మన భారతదేశం సుభిక్షంగా వుంటుందన్నారు. భక్తిభావం వున్నప్పుడే సకాలంలో వర్షం కురుస్తాయని, పంటలు బాగా పండుతాయన్నారుఉ. ఈ తీర్థ మహోత్సవం సందర్భంగా భక్తులకు మధ్యాహ్నం అన్న సంతర్పణ భారీగా జరిగింది. సాయంత్రం అనేక సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కొటాన రాము, తుంపాల అప్పారావు, కొటాన వెంకటరమణ, గొంప దేముడు, అంతకాపల్లి, గోవింద, బైలపల్లి దేముడుబాబు, కొటాన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు జరుపుతున్న నేతలు

# 25 నుంచి శ్రీవారి తెప్పోత్సవాలు

తిరుమల : తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారికి వార్షిక తెప్పోత్సవాలు ఈనెల 25 నుంచి 5 రోజుల పాటు అత్యంత వైభవంగా జరగ నున్నాయి. తితిదే ఇప్పటికే తెప్పను నిర్మించి.. కనువిందుగా విద్యుద్దీపాలంకరణ చేపడుతోంది. తిరుమలలో ఉత్సవాలను వివరిస్తూ స్వాగత తోరణాలను ఏర్పాటు చేస్తోంది. ఐదు రోజుల పాటు ఉత్సవాల్లో భాగంగా దేవదేవుడు వివిధ అవతారాల్లో పుష్కరిణిలో తెప్పపై విహరిస్తూ.. భక్తులను కటాక్షించనున్నారు. ప్రతి రోజు రాత్రి 7 నుంచి 8 గంటల వరకు పుష్కరిణిలో దేవతామూర్తులు విహరిస్తారు. పుష్కరిణికి నలువైపుల ఉన్న గట్టుపై నుంచి భక్తులు ఉత్సవాలను వీక్షించేలా తితిదే ఏర్పాట్లు చేస్తోంది.

రద్దయ్యే ఆర్జిత సేవలు

25, 26 తేదీల్లో వసంతోత్సవం, సహస్ర దీపాలంకరణ, 27, 28, మార్చి 1న ఆర్జిత బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్రదీపాలం కరణ సేవలను తితిదే రద్దు చేసింది. తెప్పోత్సవం టిక్కెట్లు కోరుకునే యాత్రికులు కేంద్రీయ విచారణ కార్యాలయ ఆవరణం ఆర్జితం కేంద్రా నికి ఒక రోజు ముందుగా చేరుకుని పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. అందు బాటులో ఉన్న టిక్కెట్లను లాటరీ విధానం కింద కేటాయిస్తారు.

చారిత్రక నేపథ్యం

ప్రతి ఏటా శ్రీవారి పుష్కరిణిలో ఫాల్గుణ పూర్ణిమ నాటికి పూర్తయ్యేలా ఐదు రోజుల పాటు ఉత్సవాలు జరుగుతాయి.

క్రీ.శ.1468 నాటికే తెప్పోత్సవాలు జరుగుతున్నట్లు చరిత్ర చెబు తోంది. తాళ్లపాక అన్నమాచార్యులు కూడా తెపోత్సవాలను ఘనంగా వర్ణించారు. కాలాం తరంలో నిలిచి పోయిన ఈ ఉత్సవాలను 1921లో పునరు ద్ధరించారు.

# 3న ఇంటర్ జోజోన్ తైక్వాండో పోటీలు

**మంత్రి గంటా కప్ పేరిట నిర్వహణ .. ట్రోఫీలు ఆవిష్కరించిన మంత్రి గంటా, ఎంపీ హరిబాబు**



విశాఖపట్నం : భీమిలీ నియోజకవర్గం పరిధిలో మంత్రి గంటా శ్రీనివాసరావు కప్ పేరిట మార్చి 3న ఇంటర్ జోజోన్ తైక్వాండో చాంపియన్‌షిప్ పోటీలను ఆనంద్: తైక్వాండో క్లబ్ మధురవాడలో నిర్వహించనుంది. దీనికి సంబంధించిన ట్రోఫీలను శుక్రవారం జీవీ ఎంసీ ప్రధాన కార్యాలయంలో మంత్రి గంటా, విశాఖ పార్లమెంట్ సభుడు కంభంపాటి హరిబాబు, జీవీ ఎంసీ కమిషనర్ హరినారాయణన్ , వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గంటా మాట్లాడుతూ క్రీడలకు టిడిపి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఇటీవల జాతీయ పథకాలు సాధించిన పలువురు క్రీడాకారులను మంత్రి అభినందించారు. కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యకుడు బి. ఆనందరావు, వాకర్స్ క్లబ్ ప్రతినిధి ఎం.భారతి, చంటిబాబు, బి.జగదీష్, వెంకట అప్పారావు, టిడిపి నేతలు చిక్కాల విజయ్, మన్యాల సోంబాబులు పాల్గొన్నారు. తైక్వాండో రాష్ట్ర కార్యదర్శి అచ్చుత రెడ్డి, జిల్లా కార్యదర్శి అచ్చెంనాయుడు ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించనున్నారు.

# అవినీతి ఘనుడు..



విశాఖ క్రైం: విశాఖలో గనులు మరియు భూగర్భ శాఖకు చెందిన ఓ సర్వేయర్ 50 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కాడు. ఎంవిపి కాలని లోని శాఖ సహాయ సంచాలకుని కార్యాలయంలో సర్వేయర్‌గా పని చేస్తున్న సర్వేయర్ డి. మురళీకృష్ణ అంబేద్కర్ పరవాడ మండలం రావాడ గ్రామంలో 5 ఎకరాల భూమిలో క్వారీ తవ్వకాల కోసం భూమి యజమాని నీలకంఠం 2011వ సంవత్సరంలో దరఖాస్తు చేసుకున్నారు. తహశీల్దార్ కార్యాలయం నుండి ఎన్‌వోసి సర్టిఫికెట్ రాని కారణంగా.. దరఖాస్తు పెండింగ్‌లో పెట్టారు. ఈనెల 28వ తేదీన మీ భూమి సర్వేకు వస్తున్నామని సర్వేయర్ అంబేద్కర్ ఫోన్‌లో భూ యజమాని నీలకంఠంకు సమాచారం ఇచ్చి తనను సంప్రదించవలసిందిగా కోరాడు. ఈ మేరకు నీలకంఠం విశాఖలో ఉన్న గనుల శాఖ కార్యాలయంలో సర్వేయర్ అంబేద్కర్‌ను కలవగా గ్రాఫ్ సక్రమంగా లేని కారణంగా మీ దరఖాస్తును తిరస్కరించడం జరుగుతోందని .. 50 వేలు లంచంగా ఇస్తే అనుమతులు మంజూరు చేస్తామని డిమాండ్ చేశారు. లంచం ఇవ్వడం ఇష్టం లేని నీలకంఠం అ.ని.శా. అధికారులను సంప్రదించారు. వారి సూచనల మేరకు సర్వేయర్ అంబేద్కర్‌ను కలుసుకుని రూ. 50వేలు లంచం ఇచ్చాడు. అనంతరం అనిశా అధికారులు సర్వేయర్ అంబెద్కర్ లంచం తీసుకుంటుండగ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అతని వద్ద నుంచీ 45 వేలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు అనిశా డిఎస్పీ రామకృష్ణ ప్రసాద్ తెలిపారు. అలాగే అనకాపల్లిలో ఉన్న అంబేద్కర్ ఇంటిపై కూడా అనిశా అధికారులు సోదాలు జరుపుతున్నారు.

## ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి



పాడేరుః పాడేరు ఏజెన్సీలోని 11 మండలాలు, గొలుగొండ మండలంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో చేపట్టిన వివిధ పనుల్లో కోట్ల రూపాయల నిధుల దుర్వినియోగం జరిగిందని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి లోకనాథం పేర్కొన్నారు. లబ్ధిదారులకు చెల్లించాల్సిన బిల్లులను అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కుమ్మక్కై, తమ వ్యక్తిగత ఖాతాల్లోనూ, తమ స్నేహితులు, బంధువుల ఖాతాల్లోనూ నిధులు జమ చేసుకొని దుర్వినియోగానికి పాల్పడ్డారని తెలియజేశారు. దీనికి కారకులుగా పేర్కొంటూ 74 మంది కిందిస్థాయి సిబ్బందిని సస్పెండ్ చేసి అధికారులు చేతులుదులుపుకున్నారు. వాస్తవానికి నిధులు దుర్వినియోగానికి పాల్పడిన, అందుకు సహకరించిన, అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులు, ఉద్యోగుల జోలికిపోకుండా వారిని కాపాడుకొస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దత్తత తీసుకున్న అరకు మండలం, పెదలబుడు పంచాయితీలో గిరిజనులు తమ డబ్బులతో నిర్మించుకున్న మరుగుదొడ్లకు ఉపాధి నిధులు చెల్లించకుండా సిబ్బంది తమ వ్యక్తిగత ఖాతాలకు జమచేసుకున్నారంటే ఏజెన్సీలోని ఉపాధి నిధుల దుర్వినియోగం ఏ స్థాయిలో వుందో అర్థంచేసుకోవచ్చన్నారు. అధికారులను విచారించి సత్వర చర్యలు గైకొనాలని విజిలెన్స్ & ఎన్‌ఫోర్సుమెంట్ ఎస్‌పికి వినతిపత్రం సమర్పించారు.

## బ్లూస్టార్ సంస్థ మేనేజింగ్ డైరక్టర్ గీతం సందర్శన



సాగర్‌నగర్ : ప్రముఖ విద్యుత్తు ఉపకరణాల తయారీ సంస్థ బ్లూస్టార్ సంస్థ జాయింట్ మేనేజింగ్ డైరక్టర్ బి.త్యాగరాజన్ శుక్రవారం తేది గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. గీతం వైస్- ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు,తదితరులతో ఆయిన సమావేశం ఆయ్యారు.గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఉందని ప్రశంసించారు.విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రాగాణ నియామకాలు నిర్వహించడానికి ఆసక్తి కనబరిచారు. ప్రతిభ కనుబరిచే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఆందించే అంశాన్ని పరిశీలిస్తామన్నారు. కార్యాక్రమంలో గీతం ఇంజనీరింగ్ విభాగం అధికారులు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉపాధ్యాయుడైన వేళ..

- మధ్యాహ్న భోజనం మరింతగా మెరుగుపరుస్తాం
- చంద్రంపాలెం పాఠశాల ఆకస్మిక తనిఖీ
- పరిశుభ్రత, విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలి
- మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం: పాఠశాలల్లో అమలు జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకం మరింత మెరుగ్గా నిర్వహణ చర్యలు తీసుకుంటామని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన నగరంలోని చంద్రంపాలెం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించారు. భోజనం ఏ విధంగా ఉన్నది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం, అన్నం పారవేయడం పై ఉపాధ్యాయుల పైన నిర్వాహకుల పైన అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల కంటే ముందు ఉపాధ్యాయులు బాధ్యతగా, క్రమశిక్షణగా ఉండాలన్నారు. విద్యార్థులందరూ తప్పనిసరిగా యూనిఫామ్ తోనే రావాలని పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యం ఆంగ్ల మాధ్యమం మొదలైనవాటిపై విద్యార్థులను ప్రశ్నలు అడిగారు. మంత్రి సందర్శించే సమయంలో ఒక తరగతిలో ఉపాధ్యాయుల ఎవరూ లేకపోవడంతో మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ప్రధానోపాధ్యాయుడు మరికొంతమంది సర్ది చెప్పబోగా సమస్యను రాయవద్దని, లోపాలను నిర్భయంగా చెప్పాలని సూచించారు. మధ్యాహ్న భోజనంలో అన్నం బాగుండలేదని, ఇంటి వద్ద నుంచే అన్నం తెచ్చుకుని మిగిలినవి ఇక్కడ తీసుకుంటున్నామని విద్యార్థులు మంత్రికి తెలిపారు.

అనంతరం మంత్రి విలేఖరులతో మాట్లాడుతూ చంద్రంపాలెం పాఠశాల రాష్ట్రంలోనే మంత్రి పేరునపేరున్న పాఠశాలని, మోడల్ పాఠశాల గా తీర్చి దిద్ది మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఇప్పటికే ఈ పాఠశాలను దేశంలోని హెచ్చార్ బృందాలు సందర్శిస్తున్నాయని, డాక్యుమెంటరీలు కూడా చేశారని చెప్పారు. ఈ పాఠశాలలో 3300 మంది విద్యార్థులు చదువుకతున్నారని, అయితే ప్రతిరోజు పదిహేనువందల మందికి పైగా మధ్యాహ్న భోజనం తినడం లేదని చెప్పారు. పాఠశాలలకు నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని జాయింట్ కలెక్టర్ ను అదేశిస్తామన్నారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు కూడా మరింత మెరుగు పరచ వలసి ఉందని చెప్పారు. పాఠశాలలకు ప్రహరీ నిర్మించి నైట్ వాచ్ మన్ కూడా నియమిస్తామన్నారు. ఉపాధి హామీ పథకంలో స్వీపర్లను కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ అధికారి లింగేశ్వర రావు, సర్వ శిక్ష అభియాన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 98 లక్షల వ్యయంతో ఆర్టీఏ కార్యాలయం

# ఆధునీకరణ పనులు చేపడతాం

**ఆర్.టి.ఎ కార్యాలయం వద్ద బయోటాయిలెట్స్ ప్రారంభవం**

**ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు**



కంచరపాలెం : ఆర్ .అండ్ .బి కూడలి వద్ద నున్న రవాణా శాఖ కార్యాలయం ఆధునీకరణ పనులను 98 లక్షల వ్యయంతో త్వరలో చేపట్టేవిధంగా కృషి చేస్తామని ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు పేర్కొన్నారు. ఈ మేరకు డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా మరుగు దొడ్లను శుక్రవారం ఉదయం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ రవాణా శాఖ కార్యాలయం ఆవరణలో బయోటాయిలెట్స్ ఏర్పాటు చేయడం వలన కార్యాలయానికి వివిధ పనులపై వచ్చేవారికి ఎంతో సౌకర్య వంతంగా ఉంటుందన్నారు. డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇప్పటివరకు నగరంలో వివిధ ప్రభుత్వ కార్యాలయంలో పాఠశాలల్లో 51 బయోటాయిలెట్స్ ఏర్పాటు చెయడం అభినందిచదగ్గ విషయమన్నారు. రవాణా శాఖ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద రహదారి ఇరుకుగా ఉండటంతో కార్యాలయానికి వచ్చే వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లారు. స్పందించిన ఆయన స్థానికులతో అభిప్రాయాన్ని సేకరించి వినతి పత్రం సమర్పిస్తే కార్యాలయం ప్రధాన ద్వారం ఆర్. అండ్ .బి కూడలి జాతీయ రహదారి వైపుగా మార్చి నూతన పార్కింగ్ ఏర్పాటు చేసే విదంగా కృషి చేస్తామని హమీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్టీఓలు ఏ.హెచ్ ఖాన్, మహందాత్, వెంకటరామ రెడ్డి, జివిఎంసి జోన్ -4 కమిషనర్ రమణమూర్తి, సహాయక వైద్యాధికారి మురళీ మోహన్, వర్మ ఏ.ఈ గుప్తా వార్డు బీజేపీ మహిళా అధ్యక్షురాలు పద్మ మరియు సిబ్బంది పాల్గున్నారు .

# చంద్రన్న బీమా పథకం పేదలకు వరం

**మంత్రి అయ్యన్నపాత్రుడు**



చంద్రన్న బీమా చెక్కును అందజేస్తున్న మంత్రి

నర్సీపట్నం : చంద్రన్న భీమా పథకం పేదలకు ఒక వరమని రాష్ట్ర రోడ్లుభవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు.. శుక్రవారం గొలుగొండ మండలం కొత్తమల్లంపేట పంచాయతీ పరిధిలోని చిన్నయ్యపాలెం గ్రామానికి చెందిన నడిపింటి లక్ష్మీకి చంద్రన్న భీమా పథకం ద్వారా రూ.4,27,000ల చెక్కును ఆయన అందజేశారు. ఆమె భర్త ప్రమాదంలో మరణించడం వలన చంద్రన్న భీమా భీమా పథకంను ప్రభుత్వం తక్షణమే మంజూరు చేసిందన్నారు.

ఆలాగే ఆమె భర్త తెలుగు దేశం పార్టీ సభ్యత్వం కూడా ఉన్నందు వలన తెలుగు దేశం పార్టీ తరపున ఆయన కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల మంజూరు చేసినట్లు తెలిపారు.

పార్టీని నమ్ముకున్న ప్రతీ కార్యకర్తకు తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుందని ఆయన గుర్తు చేశారు. మొత్తం 6 లక్షల 27 వేల రూపాయల చెక్కును ఆమెకు మంత్రి అందజేశారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత



నర్సీపట్నం : ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు మడ్డు సీతకు సూచించారు. నర్సీపట్నం బీసీ కాలనీకి చెందిన మడ్డు సీతకు వైద్య ఖర్చులు నిమిత్తం మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి రూ. 2 లక్షల 17వేల రూపాయల చెక్కును శుక్రవారం ఆయన అందజేశారు. వైద్యం చేయించుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# 2025 నాటికి విశ్వవ్యాప్తంగా 64 శాతం సంప్రదాయేతర విద్యుత్తు

**గీతం బ్రిటీష్ కౌన్సిల్ ప్రసంగంలో యు.కె.ప్రొఫెసర్**



సాగర్‌నగర్ : విశ్వవ్యాప్తంగా అగ్రరాజ్యాలలో పాటు భారత్ వంటి దేశాలలో 2025 సంవత్సరం నాటికి 64శాతం విద్యుత్ అవసరాలు సంప్రదాయేతర శక్తి వనరులైన పవన, సౌర విద్యుత్ ఉత్పాదనవైపు మళ్ళుతాయని అయితే ఈ విధంగా అందే విద్యుత్తును నిలవ చేసుకోవడం ఎలా అనేదానిపై పరిశోధనలు జరుగుతున్నాయని గీతం డీమ్డ్‌విశ్వవిద్యాలయం బ్రిటీష్ కౌన్సిల్ సంయుక్తంగా శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అల్‌స్టర్ విశ్వవిద్యాలయం (యుకె) ప్రొఫెసర్ నీల్ జె.హెవిట్ వెల్లడించారు. యు.కె లోని వివిధ దేశాలలో 2050 సంవత్సరం నాటికి కర్బన్ ఉద్గారం లేని విధంగా నూరుశాతం సంప్రదాయేతర ఇందన వనరులను ఉపయోగించే లక్షంతో పనిచేస్తున్నామన్నారు. ధర్మల్ విద్యుత్ కేంద్రాలను క్రమంగా తగ్గించి కాలుష్యాన్ని నివారించడానికి ప్రయత్నాలు. ప్రారంభం అయ్యాయన్నారు. 2030 సంవత్సరం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 5 మిలియన్ల విద్యుత్తు వాహనాలు రహదారులపైన వచ్చే ఉందని అయితే వీటికి అవసరమైన విద్యుత్తును అందించడంపై అమెరికాలో పెద్ద ఎత్తున పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. సౌర, పవన విద్యుత్తు కేంద్రాలను పెంచడంతో పాటు వాటి ద్వారా ఉత్పత్తి అయ్యే శక్తిని నిలవ చేసుకోవడానికి లెడ్-యాసిడ్ బ్యాటరీలు, సోడియం సల్ఫర్, లిథియం బ్యాటరీలు మార్కెట్‌లో అందుబాటులోకి వచ్చాయని ఇంకా నూతన పరిజ్ఞానం అభివృద్ధి చేయడానికి పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. ఉత్పత్తి చేసి సంప్రదాయేతర విద్యుత్తును నిలవచేయడం ప్రధాన అంశంగా పరిశోధన జరుగుతోందన్నారు.

కార్యక్రమానిక గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.ధర్మరాజు అధ్యక్షత వహించగా మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎమ్ఆర్ఎస్ సత్యనారాయణ, గీతం అంతర్జాతీయ విద్యార్థి విభాగం డైరక్టర్ కె.పి.కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# నూకాలమ్మ మహోత్సవం పోస్టర్ విడుదల చేసిన మంత్రి గంటా



భీమునిపట్నం భీమిలి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ ఉత్సవాలు సందర్భంగా రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు, భీమిలి మార్కెట్ కమీటి చైర్మన్ కోరాడ.నాగభూషణరావు, గిడ్డంగుల డైరెక్టర్ మణిశంకర్ నాయుడు ,గంటా ప్రతినిధి చిక్కాల విజయబాబు, భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటా నూకరాజు ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రిక ను విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి15వతేదీ నుంచి18తేదీ వరకూ నిర్వహించబోయే ఈ ఉత్సవాలకు భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొంటారని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఉత్సవ కమిటీ సభ్యులు కు చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటీ అధ్యక్షుడు వాసుపిల్లి కొండబాబు, కార్యదర్శి గిడుతూరి శ్రీనివాస్, కోశాధికారి పలుకూరి శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గాడు అప్పల నాయుడు కో ఆర్డినేటర్ కాసరపు. ఎల్లాజీ, తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## ప్రజాసేవే ధ్యేయం

విభిన్నమైన పాలనా విధానం, జీవన ప్రమాణాలను పెంచే అభివృద్ధి పథకాలు స్పష్టమైన రాజకీయ, తాత్విక దృక్పథం వెలుగులోనే సుసాధ్యమన్నది కమల్‌హాసన్‌కు తెలియంది కాదు. కాకుంటే సినీరంగ వ్యవహారశైలి అతని కార్యాచరణపై నీలినీడగా సోకకుండా చూసుకున్నప్పుడే కమల్‌హాసన్ రాజకీయ భవిష్యత్తుకు భరోసా. ప్రముఖ నటుడు కమల్‌హాసన్ నేతృత్వంలో తమిళనాట కొత్త రాజకీయ పార్టీ పురుడుపోసుకున్నది. విలక్షణ నటుడిగా పేరు సంపాదించుకున్న కమల్‌హాసన్ మక్కల్ నీది మయ్యం (ప్రజా న్యాయ వేదిక) పేరుతో రాజకీయ పార్టీని స్థాపించి జెండాను, అజెండాను ప్రకటించారు. ఐక్యతకు, పరస్పర సహకారానికి ప్రతీకగా ఐక్యతా చిహ్నాం మధ్య నక్షత్రం గుర్తుతో జెండాను ఆవిష్కరించారు. ఐక్యతా చిహ్నాంలోని ఆరు చేతులను దక్షిణాది ఆరు రాష్ట్రాలకు ప్రతీకగా, నక్షత్రం ప్రజలకు గుర్తుగా చెబుతూ ప్రజలు కేంద్రంగా తన పార్టీ పనిచేస్తుందని తెలిపారు. కొన్నేండ్లుగా తమిళనాడు రాజకీయాలు అవినీతిమయం అయిపోయాయన్న అపవాదు మూటగట్టుకున్న పరిస్థితుల్లో స్వచ్ఛమైన, నీతిమంతమైన రాజకీయాల కోసం పార్టీని ప్రారంభిస్తానని ప్రకటించిన కమల్‌హాసన్ ఆ దిశగా అడుగులు వేశారు. మొదటి నుంచి అభిప్రాయాల్లో, జీవితాచరణలో తనదైన ప్రత్యేకతను చాటుకున్న ఆయన పార్టీ ఆవిర్భావ సమయంలోనూ కొనసాగించారు. నిరాడంబరత్వానికి, సచ్ఛీలమైన, త్యాగపూరితమైన జీవితానికీ ప్రతీకగా నిలిచిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఇల్లు రామేశ్వరం నుంచి ప్రదర్శన ప్రారంభించారు. మధురైలో అశేష అభిమాన జనసందోహం మధ్య పార్టీని ప్రకటించారు. ఓటును అమ్ముకొని ఏండ్ల తరబడి కష్టాలపాలవుతున్న ప్రజలను గట్టెక్కించేందుకు రాజకీయ పార్టీని ప్రారంభించానని ఉద్వేగభరితమయ్యారు. తాను అందరిలా రాజకీయనేతను కాననీ, కార్యకర్తనని అన్నారు. ప్రజలకు సేవ చేయడమే బాధ్యతగా స్వీకరించి రాజకీయాల్లోకి వచ్చానని చెప్పుకున్నారు. నాస్తికుడైన కమల్‌హాసన్ గాంధీని, పెరియార్‌ను ఇతర గొప్పనేతలను ఆదర్శంగా స్వీకరిస్తానని, గౌరవిస్తానని, వారి అడుగుజాడల్లో నడుస్తానని ప్రకటించి తనదైన ప్రత్యేకతను చాటుకున్నారు. కాంగ్రెస్ రాజకీయ ఆధిపత్యాన్ని గండికొట్టి దేశంలో ప్రాంతీయ రాజకీయశక్తికి పునాది వేసిన రాష్ట్రంగా తమిళనాడుకు విశిష్టత ఉన్నది. సినీరంగ ఆకర్షణ, అభిమాన సంఘాల ఆరాధాన శక్తి పెట్టుబడిగా ఉపకరించిందని చెప్పుకున్నా, దానికి సుదీర్ఘ సామాజిక,రాజకీయ నేపథ్యం ఉన్నది. దక్షిణభారతంలోనే ప్రాంతీయ రాజకీయశక్తికి పునాది వేసిన సౌత్ ఇండియన్ వెల్ఫేర్ అసోసియేషన్ 1916లోనే ప్రారంభమైంది. ఈ మూలాల్లోంచే ఈ.వి.రామస్వామి పెరియార్ 1944లోనే ద్రవిడార్ కగజమ్ పార్టీని స్థాపించి, స్వయంప్రతిపత్తిగల ప్రత్యేక ద్రవిడ నాడు కోసం ఉద్యమించాడు. కొంతకాలం తర్వాత సీఎన్ అన్నాదురై పెరియార్‌తో విభేదించి 1956లో ద్రవిడ మున్నేట్ర కజగమ్ (డీఎంకే) స్థాపించాడు. హిందీ వ్యతిరేకోద్యమంతో ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్న డీఎంకే, 67లో కాంగ్రెస్ ఏకఛత్ర పాలనకు తెరదించి అధికారం కైవశం చేసుకుని అన్నాదురై ముఖ్యమంత్రి అయ్యారు. అన్నాదురై 69లో కన్నుమూయటంతో కరుణానిధి పార్టీ పగ్గాలు చేపట్టారు. ఎంజీఆర్‌గా ప్రఖ్యాతిగాంచిన ఎంజీ రాంచంద్రన్ అనతికాలంలోనే కరుణానిధి నాయకత్వాన్ని విభేదించటంతో 72లో డీఎంకే పార్టీ చీలిపోయింది. ఎంజీఆర్ నాయకత్వంలో ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కజగమ్ (ఏఐఏడీఎంకే) ఏర్పడింది. ఇది మొదలు ఒక పార్టీ తర్వాత మరొకటిగా డీఎంకే, ఏఐఏడీఎంకే పార్టీలు అధికారాన్ని పంచుకుంటున్నాయి. అయితే కాలక్రమంలో అదేస్థాయిలో పోటాపోటీగా అవినీతి కుంభకోణాల్లో కూరుకుపోవటం, అధికారాన్ని కోల్పోవటం ఓ రాజకీయ చదరంగంగా కొనసాగుతున్నది. ఓ సుదీర్ఘ సామాజిక, రాజకీయ చరిత్ర నేపథ్యంగా ఉత్తరాది రాజకీయ ఆధిపత్యానికి ఎదురొడ్డి ద్రవిడ రాజకీయాలకు పునాది వేసిన రాష్ట్రంలో అవినీతి రాజకీయాలు తమిళ చరిత్రను కాంతి విహీనం చేశాయి. సరిగ్గా ఇలాంటి నేపథ్యంలో కమల్‌హాసన్ రాజకీయ ప్రవేశం కాకతాళీయం కాదు, చారిత్రక సందర్భంగా భావించవచ్చు. అయితే జయలలిత మరణం, ఏర్పడిన రాజకీయ కుమ్ములాటల నేపథ్యంలో ఏర్పడిన రాజకీయ శూన్యతలో కమల్‌హాసన్ ఎంతమేరకు సఫలీకృతులవుతారో కాలమే సమాధానం చెబుతుంది. దక్షిణాదిన ద్రవిడ రాజకీయానికి పునాదివేసిన తమిళనాడులో రాజకీయాలు అంత సులువు కాదని చరిత్ర చెబుతున్నది. కేవలం సినీ గ్లామర్, అభిమాన సంఘాల ఆదరణే పునాదిగా ఉండే రాజకీయాలకు కాలం చెల్లిన స్థితి తమిళనాడుతో సహా రాష్ట్రంలోనూ అనుభవం లోకి వచ్చింది.

## ఈ నెల 26న పాఠశాల విద్యా కమీషనరేట్ ముట్టడి



అచ్యుతాపురం: ఎపి విద్యా పరిరక్షణ కమిటీ ఆద్వర్యంలో ఈ నెల 26న విజయవాడ ఇబ్రహీమ్‌పట్నంలో పాఠశాల విద్యా కమీషనర్ కార్యాలయ ముట్టడికి ఉపాద్యాయ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఆంధ్ర ప్రదేశ్ విద్యాపరిరక్షణ కమిటీ జిల్లా కన్వినర్ జి.మధు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పాఠశాలల విలీనం వలన మిగిలిఉన్న 4230 ఎస్జీటి పోస్ట్‌ల కదింపు మానికోవాలన్నారు. మిగులు పోస్ట్‌లను ప్రాదమిక పాఠశాలల నమోదు 41 వద్ద మూడవ పోస్ట్, 61వ వద్ద 4వ పోస్ట్ ఇచ్చి ఆంగ్లాన్ని సమర్ధవంతంగా బోదించగల ఉపాద్యాయుల్ని నియమించాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో పెరిగిన నమోదుకు అనుగుణంగా 7677 పాఠశాలల సహాయక (స్కూల్ అసిస్టెంట్స్) పోస్ట్‌లను కొత్తగా మంజూరు చేస్తూ 22814 పోస్ట్‌లకు డిఎస్‌సి నిర్వహించాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 21శాతం బడిబయట (డ్రాపౌట్స్) పిల్లల సమస్యను పరిష్కరించాలన్న డిమాండ్‌లతో కమీషనర్ కార్యాలయాన్ని ముట్టడికి తరలి రావాలన్నారు.

ఈ కార్యక్రమంలో కొల్లి రాజు, మారిశెట్టి వెంకట ప్పారావు, ఊశా సన్యాసి, దోని నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్కౌట్స్ & గైడ్స్ చేస్తున్న సేవలు అభినందనీయం



అనకాపల్లి : భారత్ & స్కౌట్స్ సంస్థ దేశంలో చేస్తున్న సేవలు అమోగమని, డాక్టర్ విష్ణుమూర్తి, సత్యవతి అన్నారు. శుక్రవారం అగనంపూడి, జిల్లా పరిషత్ స్కూలులో స్కౌట్స్ & గైడ్స్ డ్రింకింగ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణుమూర్తి మాట్లాడుతూ విద్యార్ధిని, విద్యార్ధులు విద్యార్ధి దశనుంచే మంచి క్రమశిక్షణ గల పౌరులుగా తయారు కావాలన్నారు. స్కౌట్స్ & గైడ్స్ భారతదేశంలనే కాకుండా ప్రపంచంలో 167 దేశాల్లో తమ సేవలను అందజేస్తుందని గుర్తు చేశారు.

ఈ సందర్బంగా సంస్ధ అధ్యక్షులు బెడిన్ పవర్ ను అందరూ గుర్తు చేసుకుని ఆయన సేవలను కొనియాడారు. 127 దేశాలలో తమ సేవలను అందజేస్తుందన్నారు. 30 స్కూల్సు నుండి సుమారు 50 మంది విద్యార్దిని విద్యార్దులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్ధు లకు బహుమతులు అందజేసారు. ముందుగా భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కమీషనర్ జయప్రకాష్ నారాయణ సిఈవో చంద్రశేఖర్, జీవీఎంసీ కమీషనర్ & చైర్మన్ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచే ఎల్లమ్మ జాతర



భీమునిపట్నం : భీమిలి రేల్లివిదిలో వున్నశ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ జాతర ఈరోజు నుండి ప్రారంభం అవుతాదని ఈ రోజు 24 శనివారం తోలేళు ళ్ళ, 25 ఆదివారం అనుపు 27 మంగళవారం,కుంకమ పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ ధర్మ కర్త పి.వెంకట జగన్నాధం,కార్యదర్శి వేరుపండ శేఖర్ లు విలేఖరులకు తెలిపారు.ఈ అమ్మవారి ని దర్సించు కోవడానికి అధిక సంఖ్య లో భక్తులు వస్తారని పూజారి ఎల్లాజీ అన్నారు .ఇందులో కార్యవర్గ సభ్యులు వెరుపండ .రామారావు, వెరుపండ .ఆనంద్, వెరుపండ .సత్యనారాయణమూర్తి (కుమార్) అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

## ఎస్ఇజెడ్ నిర్వాసిత సమస్యలు పరిష్కరించాలి



అచ్యుతాపురం: ఎస్ఇజెడ్ నిర్వాసిత సమస్యలు పరిష్కరించాలని సిపిఎమ్ డివిజన్ కన్వీనర్ రొంగలి రాము అన్నారు. శుక్రవారం సెజ్ కాలనీకి వచ్చిన స్టేట్ ఆర్&ఆర్ కమీషనర్ రేఖా రాణికి సెజ్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆయన సెజ్ నిర్వాసిత సంక్షేమ సంఘం కన్వీనర్‌తో కలిసి వినతిపత్రం అందజేసారు. సెజ్ నిర్వాసితుల భూములు తీసుకొని 10 సంవత్సరాలు దాటిందని దిబ్బపాలెం, పూడి నిర్వాసితుల సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదన్నారు. భూములు కోల్పోయి, ఉపాధిలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, స్థానిక పరిశ్రమల్లో నిర్వాసితులకు ఉపాది కల్పించట్లేదని ఆవేదన వ్యక్తంచేసారు. వితంతువులు, మేజర్ సన్స్‌కు పునరావాస ప్యాకేజీ, ఇంటి స్థలాలు నేటికీ పరిస్కారం కాలేదన్నారు. నిర్వాసిత కాలనీ ప్రక్కనే ఉన్న ఫార్మా పరిశ్రమల్లో వదిలే కాలుష్యంతో తీవ్ర అనారోగ్యాల పాలౌతున్నారన్నారు. చిప్పాడ పంచాయితీ నిర్వాసితులకు నేటికీ ఇంటి స్థలాలు కేటాయించలేదన్నారు. పునరావాస కాలనీలో మౌలిక సదుపాయాలు, విద్య, వైద్య, మంచినీరు వంటి సమస్యలు ఉన్నాయన్నారు. స్థానిక నిర్వాసితులకు ట్రైనింగ్ సెంటర్, ఐ.టి.ఐ, పాలిటెక్నిక్, ఇంటర్, డిగ్రీ కళాశాలను ఏర్పాటుచేసి ఉపాది కల్పిస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదన్నారు. కావున నిర్వాసితుల సమస్యలపై స్పందించి సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం అందించిన వారిలో సెజ్ నిర్వాసిత సంక్షేమ సంఘం కన్వినర్ బుద్దా రంగారావు తదితరులు ఉన్నారు.

**వన్‌టౌన్ ఏరియాలో మిరిపురి భవనంలో సంత్ నిరంకారీ మిషన్ వారి 'గురుపూజ దివస్' సందర్భంగా భారీ సత్సంగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మిరిపురి ప్రేమ్‌జీ విచ్చేసి గురుపూజ దివస్‌ని భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పి.వి.రావు, శర్మ, సత్య నారాయణరాజు, రాము, బి.వెంకటరావు, రాజేష్, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.**





## సమయం కవి

### ఇంటింటికి దీపం - తెలుగు అక్షరం

ఇంటింటికి దీపం - తెలుగు అక్షరం
తెలుగు వారందరం
తెలుగునే పలుకుదాం;
తెలుగులో వున్నది మాధుర్యం.
తల్లి భాష పలకాలి
నోరు విప్పితే...
తల్లిని మెప్పించాలి;
తల్లి భాష మాటతో...
మాట లాడితే - తెలుగులో ఆడాలి
ఇంటిలో తెలుగు భాషే - వీధిలో మన భాషే...
రాతలో దస్తూరి తెలుగు పట్టు
శ్రీకారంతో తెలుగులోనే ధరఖాస్తు.
శతకాలు రాసినోళ్ళు
దివ్య దృష్టి గల వాళ్ళు;
తెలుగు భాష వేలాది యేళ్ళు
శ్రీ కృష్ణ దేవరాయ అష్టదిగ్గజ కవులే ఆధారాలు
మనకు ముద్దు మన తెలుగు భాష
మనకు గొప్పే మన తెలుగు భాష
తెలుగు జాతి తెలుగు మాట
తెలుగులోనే ఫలుకుతుండు.
రాష్ట్ర భాష రాతలోన, మాటలోన
తల్లి భాషలో పలకవలెను
మాతృభాషలో రాయవలెను.
దొరలు భాషను మోయుటెందుకు?
కలపకండి తెలుగులోన ఆంగ్లపదము
తెలుగువారు అందరం
మూడేర్లు ముద్దు సంగమం

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం:9290839512

## పంచాంగం

| మాసం : ఫాల్గుణ ; తిథి: నవమి రా.7.54; రోహిణి ఉ.9.10; మ.వ.2.24ల 3.54. | శనివారం 24-02-2018 |
|---|---|

a **మేషం** : శారీరక అలసట, అనవసరపు ప్రయాణాలు, ప్రయాణాల వలన అలసట, చిరాకు కలుగును. ఆరోగ్యరీత్యా తగు జాగ్రత్తలు అవసరం. అనవర ప్రయాణాలు, ఖర్చులు అధికం. కోపతాపాలు అధికంగా వుంటాయి. స్త్రీలు తొందరపాటుతనం వల్ల ప్రియతములను దూరం చేసు కుంటారు. యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు. b **వృషభం** : వృత్తి వ్యాపారాల యందు మంచి ధనలాభం, నూతన వ్యక్తు లతో పరిచయాలు, దూర ప్రాంతాల నుంచి మంచి వార్తలు వింటారు. మీ ఉత్సాహాన్ని అదుపులో ఉంచుకోవటం శ్రేయస్కరం. వృత్తిపరమైన ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. దంపతుల మధ్య సఖ్యతాలోపం, కలహాలు చోటు చేసుకుంటాయి. c **మిధునం** : మిత్రులతో ఇష్టాగోష్టి చేస్తారు. తలపెట్టిన పనులు వేగవంత మవుతాయి. ప్రైవేటు, పత్రికా సంస్థల్లో వారికి మార్పులు వాయిదాపడతాయి. విదేశీ యత్నాలు వాయిదా పడతాయి. ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. భాగస్వామికుల మాటతీరు, కదలికలను ఎంతైనా మంచిది. బ్యాంక్ వ్యవహారాలలో మెళకవ వహించండి. d **కర్కాటకం** : ఆరోగ్య విషయమై తగు జాగ్రత్త అవసరం. నరముల బలహీనత, మనోధైర్యం వలన అనుకున్న పనులు పూర్తి చేస్తారు. శారీరక శ్రమ, అకాల భోజనం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. ఉద్యోగస్తులకు పెండింగ్ పనులపై దృష్టి సారిస్తారు. ఆలయాలను సందర్శిస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనా నిరుత్సాహపరుస్తాయి. ఏ విషయంలోను హామీ ఇవ్వకుండా లౌక్యంగా దాటవేయండి. e **సింహం** : ప్రయాణ లాభం, ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. శుభకార్యాలపై దృష్టి పెడతారు. మీ ఆలోచనలు ఫలిస్తాయి. రుణాలు చేస్తారు. పెండింగ్ వ్యవహారాలు పూర్తి చేస్తారు. f**కన్య** : కార్యలాభం, గృహ లాభం, శుభకార్యలాభం, మిత్రుల సహాయ సహకారాలు లభించును. విందు, వినోదాలు, దూర ప్రయాణాలు చేస్తారు. ఆలయ సందర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్ల విజయం సాధిస్తారు. మీ శ్రీమతి సహాయం లేనిదే మీ సమస్యలు పరిష్కారం కావని గ్రహించండి. ఒత్తిడి ఎదుర్కొనవలసివస్తుంది. g **తుల** : చక్కని వ్యాపారాలు జరుగును. నూతన వస్తు, వస్త్ర లాభం, వాహన సౌఖ్యం కలుగును. చేయు వృత్తి వ్యాపారాలయందు అనుకూలత, దైవ దర్శనం కలుగును. పత్రికా, ప్రైవేటు రంగాల వారికి ఆర్ధిక ప్రగతితో కూడిన అవ కాశాలు లభిస్తాయి. రావాణా రంగాలలోని వారికి చికాకులుతప్పవు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. పెట్టుబడుల విషయంలో పునరాలోచన చాలా అవసరం. h **వృశ్చికం** : ఆర్థిక లావేవీలు సంతృప్తిగా ఉండును. పాత రుణాలు వసూలు, శుభపరిణామాలు చోటు చేసు ంటాయి. వ్యాపారాల్లో నిలదొక్కుకోవటానికి మరింతగా శ్రమించవలసి ఉంటుంది. i**ధనుస్సు** : కొత్త వారితో పరిచయాలు పెరుగుతాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలం. బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. విద్యార్థులకు మిత్రబృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి.

## అన్వేషకులు

### సంకీర్తన



లోకం శోకమయం అని గుర్తించిన బుద్ధుడు, దాన్ని తొలగించేందుకు మార్గాన్వేషణ సాగించాడు. దుఃఖం చీకటిలాంటిది. దూషించినా, శపించినా, పోట్లాడినా అది పోదు. చిరుదివ్వె వెలిగిస్తేనే అంథకారం తొలగుతుంది. కాంతికి రణాలే లోకాన్ని సంతోషంతో నింపుతాయి.

అన్ని దుఃఖాలకు మూలకారణం కోరికలని బుద్ధుడు కనుగొన్నాడు. చుట్టుముట్టిన కాంక్షల కారుచీకటి తొలగేలా, మానవాళికి దివ్యమైన మార్గం చూపే దివ్వెను వెలిగించాడు. స్వార్థం, అహంకారం ఉన్నచోట శాంతి అనేకాంతి కిరణానికి చోటు వుండదు. లోకానికి దారిచూపిన మహాత్ములందరూ, ముందుగా తమలోని తిమిరంతో సమరం చేసినవారే. బుద్ధుడిలా కఠోరదీక్ష వహించి, మార్గాన్వేషకులుగా మారినవారే. వారు లోకం సుఖసంతోషాల కోసం తమ సుఖాల్ని వదులుకున్నారు. ప్రకృతి ధర్మాల్ని అసాంతం పరిశీలించారు. చావు పుట్టుకల గుట్టు తెలుసుకున్నారు. శ్రీకృష్ణ భగవానుడు 'గీత' ద్వారా అందించిన సందేశం అదే. ఆధునిక యుగంలో స్వామి రామతీర్థ ఇచ్చిన సమాధానం అదే!

రామతీర్థ రుషీకేశ్‌లో ఉన్నప్పటి సంఘటన ఇది. ఒకరోజు ఆయన బంధువు దుఃఖిస్తూ అక్కడికి వెళ్లాడు. ఆయన ప్రశ్నార్థకంగా చూశారు. ఇంకేముంది నాయనా! అంతా అయిపోయింది. మీ గ్రామం మురళీవాలాలో వుండే నీ కుమారుడు చనిపోయాడు' అన్నాడా బంధువు.

స్వామిలో ఎలాంటి చలనం కనిపించలేదు. 'గాలి వీస్తుంటుంది. నీరు ప్రవహిస్తుంటుంది. అవి ఎంత సహజమో, చావు పుట్టుకలు సైతం అంతే. ఈ సహజ పరిణామానికి నువ్వుగాని, నేను గాని విలపించడం ఎందుకు' అని ప్రశ్నించి ఆయన తిరిగి ధ్యానంలోకి వెళ్లిపోయారు. ప్రకృతి పరమ రహస్యాన్ని విజ్ఞాన శాస్త్రవేత్తలా, ఆధ్యాత్మిక తత్వవేత్తా తెలుసుకోగలడని ఆయన నిరూపించారు.

జపాన్, ఇంగ్లాండ్, ఈజిప్ట్, అమెరికా దేశాల్లో పర్యటిస్తూ రామతీర్థ సత్యాన్వేషణ కొనసాగించారు. 'కార్యసిద్ధి కావాలంటే ముందుగా మనసు చైతన్యవంతం కావాలి. నిరంతర నదీ ప్రవాహంలా అది మారాలి' అని ఆయన తేటతెల్లం చేశారు.

సత్యాన్వేషకులకు తరచుగా గురువులు తారసపడతారు. 'అందరికంటే నేనే గొప్ప, ఎవరి నుంచి ఏమీ నేర్చుకోవాల్సిన అవసరం లేదు' అని భావించేవారికి ఎక్కడా గురువు లభించడు. జీవితానుభవాలతో పండిపోయిన వృద్ధుల్లో పలువురు 'తెలుసుకోవాల్సింది చాలా ఉంది' అనే సత్యాన్ని గ్రహిస్తారు.

రవీంద్రనాథ్ ఠాగూర్ బాల్యం నుంచే కవితలు రాసేవారు. ప్రకృతిని మనోహరంగా వర్ణించేవారు. ఓ రోజు ఓ బంధువు 'నీ భాష బాగుంటుంది. నీ కవిత్వం వినడానికి ఇంపుగా వుంటుంది. అందులోని భావాల్ని నువ్వు అనుభవాల్ని బట్టి రాస్తున్నావా, లేక కల్పనలా' అని సూటిగా ప్రశ్నించాడు. అవన్నీ కల్పనలు కావడంతో, ఠాగూర్ సమాధానం ఇవ్వలేదు. ఆ బంధువు ఒక నవ్వు నవ్వి వెళ్లిపోయాడు.

ఆ తరువాత ఒకనాటి సాయంత్రం ఠాగూర్ సముద్రతీరానికి షికారుకెళ్లారు. అక్కడ సూర్యుడు సముద్రజలాల్లో తళతళలాడుతూ ప్రతిఫలిస్తున్నాడు.

సముద్రం ఇవతల ఉన్న ఒక గుంటలోని నీటిలోనూ సూర్యకిరణాల కాంతి పడటాన్ని ఆయన చూశారు. 'నా అన్వేషణ ఫలించింది. పరమేశ్వరుడి ప్రతిబింబాన్ని ప్రతిచోటా దర్శించవచ్చు అనే సత్యం గ్రహించాను' అనుకుంటూ తిరిగి ఇంటికి వెళ్లిపోయారు. ఆనాటినుంచి ఠాగూర్ రాసిన కవితల్లో ప్రకృతి వర్ణనతో పాటు దైవతత్వం ప్రతిఫలించడం మొదలైంది.

ఇదే సత్యం భాగవతం వంటి పురాణగాథల్లోనూ కనిపిస్తుంది. మహర్షులు తమ ఆధ్యాత్మిక అనుభవాల్ని, అన్వేషణ ఫలితాల్ని పురాణాల రూపంలో వెల్లడించారు. అనంతర కాలంలో, ఆధునిక మేధావులు మళ్లీ అన్వేషణ సాగించడం ద్వారా అవే సత్యాల్ని తిరిగి ఆవిష్కరించారు!

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# ఘనంగా అమ్మనాన్నలకు అనంత కోటి వందనాలు



అనంతకోటి వందనాలు కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యార్థులు

నర్సీపట్నం : నర్సీపట్నం శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో " అమ్మ నాన్నలకు అనంతకోటి వందనాలు" కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సంస్థ ప్రిన్సిపాల్ మండ సూర్యనారాయణమూర్తి జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తల్లిదండ్రుల గొప్పదనాన్ని వివరిస్తూ ఉమ్మడి కుటుంబం యొక్క ఉపయోగాలను, ప్రాముఖ్యను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.. అంతరించిపోతున్న సంబంధ భాందవ్యాలు, ఉమ్మడి కుటుంబ విధానాలు పునరుద్దరించేందుకు స్మార్ట్‌లివింగ్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల ప్యామిలీ బ్లిస్ పేరిట విద్యార్థులకు పలు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులు, అమ్మమ్మ, తాతయ్యలకు కాళ్లు కలిగి పాదపూజ చేసి ఆశీర్వచనాలు తీసుకున్నారు. సభలో పలువురు తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యార్థులు చేసిన కృత్యాలు ప్రసంగాలు మనసుకు హత్తుకున్నాయని ఈ రోజును తాము జీవితంలో మర్చిపోలేమంటూ కంటతడి పెట్టుకున్నారు. చిన్నారులకు బహుమతిలిచ్చి కౌగిలింతల్లో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో డీన్ సిహెచ్.సంతోష్, ఇన్‌చార్జ్ సురేంద్ర, ప్రైమరీ ఇన్‌చార్జ్ మైథిలి, ప్రీప్రైమరీ ఇన్‌చార్జ్ సత్యప్రభ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, భారీ సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పరవాడలో కింజరాపు జయంతి వేడుకులు

## ముఖ్య అతిథిగా హాజరైన బండారు



పరవాడ: స్వర్గీయ కీ. శే.కింజరాపు ఎర్రంనాయుడు 61వ జయంతి సందర్భంగా పరవాడ గ్రామంలో జయంతి ఉత్సవాలను శ్రీలక్ష్మి చారిట బుల్ ట్రస్ట్ మరియు రామసేన- పరవాడ ఆద్వర్యంలో శుక్రవారము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెందుర్తి శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు. ముందుగా కేంద్ర మాజీమంత్రి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, దివంగనేత కింజరాపు ఎర్రంనాయుడు చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరము ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టికీ ఆయన చేసిన సేవలను కొనియాడారు. పరవాడ రామసేన మరియు శ్రీలక్ష్మిచారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో ప్రభుత్వ పాఠశాల (బాలురు మరియు బాలికలు) 10వ తరగతి చదువుతున్న 200 మంది విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన స్టడీ మెటీరియల్ ను స్దానిక శాసనసభ్యులు బండారుసత్యనారాయణ మూర్తి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పరవాడ ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, జిల్లా ప్రాదేశికసభ్యులు పైల జగన్నాధరావు, జాతీయ ఆహారభద్రత సలహామండలి సభ్యులు పైలసన్యాశిరాజు, వైస్ ఎంపిపి చింతకాయల ముత్యాలు సుజాత, భరణికం సర్పంచ్ బొండా తాతారావు, గొర్లివాని పాలెంసర్పంచ్ గొర్లికనకారావు, ట్రస్టు ప్రతినిధులు కూండ్రపుసోమునాయుడు, రామసేన అద్యక్షులు గొర్లిగోపి, పైలరాధకృష్ణ, చుక్కగోపి, జిల్లాయూత్ అర్గనైజింగ్ కార్యదర్శి వియ్యపుచిన్న, పైలసన్యాశిరావు మాష్టర్, టిడిపి మండల ప్రదాన కార్యదర్శి పైలరామచంద్రరావు, జన్మభూమి కమిటి మెంబర్ రెడ్డి శ్రీనువాసురావు, మండల టిడిపిఅద్యక్షులు బొండా సన్నిదేముడు, లోకిరెడ్డి సన్యాశి నాయుడు(అభి), గంగిరెడ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# భీమిలిలో కాంగ్రెస్ నాయకుల ధర్నా



భీమునిపట్నం : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు రఘువీరా రెడ్డి ఆదేశాలు మేరకు భీమిలి కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్ చార్జ్ కోరాడ లక్ష్మణ కుమార్ ఆద్వర్యంలో విభజన హామీలు అమలు జరపాలని, ఈ రాష్టానికి ప్రత్యేక హోదా కలిప్పించాలని విశాఖపట్నం కు వెంటనే రైల్వే జోన్ కేటాయించాలని, రాష్ట,కేంద్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక ప్రజా వ్యతిరేఖ కార్యకలాపాలకు నిరసన గా ఈరోజు భీమిలి పాత బస్సు స్టాండ్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ గంగాధరరావు కు భీమిలి కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్ చార్జ్ కోరాడ లక్ష్మణ కుమార్ నాయ కులు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమం లో స్టేట్ ఎస్,సి. డిప్యూటీ కన్వీనర్ జి ,వి.త్రినాధరావు,చిల్ల ధర్మారెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఎల్లపు.సత్యారావు, అక్రమాని రామునాయుడు,పాసి.స్వర్ణలత,టౌన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మైలపల్లి లక్ష్మణరావు, మాజీ మార్కెట్ కమీటి చైర్మన్ పి.వెంకటరమణ ,ఎ.పి.సి.సి ఆర్గనైజింగ్ సెక్రెటరీ కదిరి.జగన్నాదం, మాజీ డి.సి.సి ప్రధాన కార్యదర్శి తెడ్డు. రామదాసు,పి.రమణ, నిమ్మకాయల పైడిరాజు పాల్గొన్నారు.

# పోషకాహార వనాల ఏర్పాటుకు స్థల పరిశీలన

కొయ్యూరు : అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించేందుకు వీలుగా కూరగాయల తోటలు పెంపకానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. కొయ్యూరు మండలంలో 33 పంచాయతీ కేంద్రవాల్లో న్యూట్రీ గార్డెన్లను ఏర్పాటు చేయనున్నారు. రెవెన్యూ సిబ్బంది పంచాయతీ కేంద్రాల్లోని స్థలాలను పరిశీలిస్తున్నారు. 20 నుంచి 35 సెంట్ల భూమిని కేటాయించాల్సి ఉంది. ఏజెన్సీ ప్రాంతం దృష్ట్యా అంతకంటే ఎక్కువ గానే స్థలాన్ని కేటాయిస్తున్నారు. ఇటీవల రేవళ్లలో సర్పంచ్ కొండమ్మతో కలిసి సర్వేయర్ రామకృష్ణ, వీఆర్వో పండయ్య స్థలాన్ని పరిశీలించారు. గ్రామం చివరిలో ఉన్న 50 సెంట్ల భూమిని న్యూట్రీగార్డెన్‌నపు ఏర్పాటుకు కేటాయించారు. మంపలో 40 సెంట్లను కేటాయించారు. సేంద్రియ పద్ధతిలో కూరగాయలను పండించి వాటిని అంగన్వాడీ కేంద్రాలకు అందించనున్నట్లు సర్వేయర్ రామకృష్ణ చెప్పారు.

# పర్యాటకుల స్వర్గధామం కేరళ



విశాఖపట్నం: పర్యాటక ప్రియులకు కేరళ స్వర్గధామమని కేరళ పర్యాటక డిప్యూటీ డైరక్టర్ రాజ్‌కుమార్ పేర్కొన్నారు. విశాఖలోని బీచ్‌రోడ్‌లో ఒక హోటల్‌లో టూరిజం ఆపరేటర్ల సదస్సును డిప్యూటీ డైరెక్టర్ రాజ్‌కుమార్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2008లో కేరళలోని కుమరకం సముద్రపాయల్లో ప్రయోగాత్మకంగా పర్యాటకాన్ని ప్రారంభించామన్నారు. నేడు ఈ పర్యాటకం బాగా అభివృద్ధి చెందిందని తెలిపారు.



గడిచిన ఐదేళ్లలో విదేశీ పర్యాటకుల సంఖ్య వందశాతం పెరిగిందని, యునెస్కో మద్దతుతో కేరళ సుగంధ ద్రవ్య రవాణా చారిత్రక అంశాలతో సందర్శకులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. 2016లో కేరళకు అంతర్జాతీయ పర్యా టకులు 10.38 లక్షలు, దేశీయ పర్యాటకులు 1.31 కోట్లు వచ్చాయన్నారు.

ఈ సందర్భంగా కేరళ రాష్ట్ర సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించారు.

# జాతీయ బాలశ్రీ అవార్డు ఎంపికకు శారదాదేవి

యానాం: కళలు మరియు సాంస్కృతికశాఖ - తమిళనాడు జవహర్ బాలభవన్, చెన్నై వారు జాతీయస్థాయి బాలశ్రీ అవార్డు 2016 ఎంపికకై జూలై 27, 2017న చెన్నైలో నిర్వహించిన పోటీలలో రీజన్సీ జూనియర్ కళాశాల, యానాం నందు ఇంటర్మీడియట్ ఎంపీసీ ద్వితీయ సం॥ చదువుచున్న జి.వి.శారదాదేవి, క్రాఫ్ట్ విభాగంలో ఎంపికయ్యింది. న్యూఢిల్లీలో ఏప్రిల్ 22, 2018న జరగబోయే ...

జాతీయస్థాయి పోటీలలో పాల్గొననున్న శారదాదేవిని పుదుచ్చేరి ఆరోగ్యశాఖమంత్రి మల్లాడి కృష్ణారావు, ప్రాంతీయ పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, విద్యా శాఖాధి కారి సాయినాథ్, బాలభవన్, సూపర్‌వైజర్ చింతా కొండలరావు తదితరులు అభినందించారు.

## తప్పిపోయిన బాలుడిని ఛైల్డ్‌లైన్‌కు అప్పగించిన కంచరపాలెం పోలీసులు



కంచరపాలెం : ఇంట్లోనుండి బయటకు వచ్చి తప్పి పోయిన బాలుడిని కంచరపాలెం పోలీసు లు చైల్డ్ లైన్ సంస్థకు అప్పగించారు. ఈమేరకు కంచరపాలెం పోలీసు లు తెలిపిన వివరలమేరకు శుక్రవారం బిర్లా కూడలి సమీపంలో ఒక కార్ల షోరూమ్ వద్ద అటు ఇటు తిరుగుతున్న బాలుడిని గుర్తించిన స్థానికులు కంచరపాలెం పోలీసు సమాచారం అందించారు . విశయం తెలుసుకున్న పోలీసు లు అక్కడికి చేరుకుని బాలుడి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. తన పేరు చరణ్ 7 తనది శ్రీకాకుళం జిల్లా రాజాం మండలం సంతకౌటి గ్రామమని తండ్రి పేరు రాము అని చెపుతున్నాడని పోలీసులంటున్నారు. ప్రస్తుతం బాలుడిని చైల్డ్ లైన్ సంస్థకు అప్పగించి బాలుడు సూచించిన ప్రాంతంలో దర్యాప్తు చూస్తామన్నారు.

## ఈనెల 26న గురుదేవులు రవిశంకర్‌తో రుద్రపూజ

విశాఖపట్నం: ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో గురు రవిశంకర్ నేతృత్వంలో ఈనెల 26న ఏయూ కాన్వకేషన్ హాలులో ఉదయం 6గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్వహిస్తున్న రుద్రపూజ, దివ్య సత్సంగం కార్యక్రమాలకు విశాఖ ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఆడారి కిషోర్‌కుమార్ కోరారు. శుక్రవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రుద్రపూజ అనేది పురాతన కాలం నుంచి భారతదేశంలో అనుసరిస్తున్న పురాతన పద్ధతి అని అన్నారు. శాంతి సఫలీకృతం కావడానికి ఈ పూజ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి రాధకృష్ణ మాట్లాడుతూ గురుదేవులు రవిశంకర్ నేతృత్వంలో ఈ కార్యక్రమాలు కొనసాగనున్నాయని అన్నారు.

ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే అని వెల్లడిం చారు. ఇతర వివరాలకు 9866516069, 9247776664 అనే ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు. అనంతరం ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సమావేశంలో రాధిక మోహన్, సవిత మహంతి తదితరులు పాల్గొన్నారు.

## పరవాడలో పారిశుధ్య పనులు చేస్తున్న టీడీపీ నాయకులు



పరవాడ:దివంగత మహానేత,మాజి కేంద్రమంత్రికింజరపు ఎర్రంనాయుడు జయంతి సభ జరుగబోవు విషయం పరవాడ పంచాయతి పాలకవర్గానికి తెలిసినప్పటికీ పరవాడ ముఖ్యకూడలి సంతబయలు స్టేజి వద్ద చెత్తను తొలగించకుండా ఆ మహానేతను అవమాణించారు.పరవాడ పంచాయతి పాలకవర్గ వైఖరికి నిరసనగా తెలుగుదేశంపార్టినాయకులు స్వయంగా పారిశుధ్య పనులను చేపట్టారు. ఈకార్యక్రమంలోఅహారభద్రతసలహ మండలి సభ్యులు పైలసన్యాశిరాజు, భరణికంసర్పంచ్ బొండాతాతారావు, పైల సన్యాశిరావుమాష్టర్, టిడిపిమండలప్రదానకార్యదర్శిపైల రామ చంద్రరావు, తెలుగుయువత అద్యక్షులు గొర్లిగోపి, జన్మ భూమి కమిటి మెంబర్ రెడ్డిశ్రీనువాసురావు తదితరులు పాల్గొన్నారు.

## బోరు ప్రారంభం

నాతవరం : నాతవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన రాజులుబాబు గుడి వద్ద పంచాయతీ నిధులతో ఏర్పాటు చేసిన బోరును ప్రారంభించారు. సర్పంచ్ అంకంరెడ్డి పార్వతి సుమారు రూ.50వేల బోరు ఏర్పాటు చేశారు. వేసవి కాలానికి ముందు ఈ బోర్లు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయం అని గ్రామ స్తులు తెలిపారు.

వెన్నెల ఫంక్షన్ హాల్
సెంట్రల్ ఏసీ
హోటల్ అరిటాకు ఏన
ఎన్.ఎ.డి. జంక్షన్, వైజాగ్.
అతి తక్కువ రేట్లకే క్యాటరింగ్ & హోస్టల్స్
ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్ హోటల్‌లో రూ. 79/-లకే
30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970

DISTANCE EDUCATION
B.a., B.Com., B.Sc.,
M.A., M.Com., M.Sc.,
All Groups
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414,
99666 99633

DSC + TET
SGT - & S A Social
Group IV & Group
VRO - VRA
క్లాసులు ప్రారంభమయినవి
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414,
99666 99633

# అలరించిన వైజ్ఞానిక ప్రదర్శన



కంచరపాలెం : జివిఎంసి 42 వార్డు మర్రిపాలెం వుడా లేవుట్లో శివశివాని పాఠశాలలో సైన్స్ ఆర్ట్ మరియు క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ వైజ్ఞానిక ప్రదర్శన శుక్రవారం ఘనంగా నిర్వహించారు పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యములో జరగని ఈ కార్యక్రమంలో భాగముగా 1 వ తరగతి నుండి 3 వ తరగతి చదువుచున్న విద్యార్థిని, విద్యార్థుల తయారు చేసిన పలు నమూనాలను ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రదర్శించారు. ముఖ్యంగా ఈ నమూనాల్లో సేవ్ ధ గర్ల్స మరియు చైల్డ్, నదుల సంరక్షణ ,మొబైల్ ఫోన్స్ వాడకంపై మానవులపై ఏర్పడుతున్న రేడియేషన్ ప్రభావం మరియు వాటిపై తీసుకోవాలిసిన జాగ్రత్తలు స్మార్టుసిటీ, స్వచ్ఛభారత్, యోగ నమూనా ,తదితర అంశాలపై నమూనాలు తయారు చేసి వాటి గురించి వచ్చిన వారికి అంశాలపై విశదీకరించారు .ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ నీరజ్ కుమార్ సంపతి మాట్లాడుతూ బాలబాలికల్లో ఉన్న నైపుణ్యతను ఎప్పటికప్పుడు వెలికి తీసి వాటిని ఒక వేదికపై పెట్టడం చాలా ఆనందదాయకమన్నారు .సాంకేతిక అభివృద్ధిలో అన్ని రంగాల్లో ప్రగతి సాధిస్తున్న సహజ వనరులకు నష్టం ఆ రీతిలో సంభవిస్తుందని వనరుల సంరక్షణకు నడుం బిగించుకుంటే భవిష్యత్తు ఆరోగ్య గోచరమే అవుతుందని పేర్కొన్నారు విజ్ఞాన శాస్త్రమే ఎందుకు పరిష్కారం చూపగలదని పేర్కొన్నారు. చిన్నారుల ఆలోచనా శైలి ప్రధానముగా ఈ దిశగానే సాగిందని అభిరుద్దితో పాటు సహజవనరుల సంరక్షణ పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారిస్తూ తమ నమూనాలను రూపొందించారని ఖర్చుతో బహుళ ప్రయోజన కార్యాన్ని యంత్రాలను తయారు చేసి మోడల్స్ పొందుపరిచారని స్వచ్ఛభారత్ సాకారానికి మరిన్ని మార్గాలను సూచించారని పేర్కొన్నారు. ప్రాంతీయ వైజ్ఞానిక ప్రదర్శనల్లో జయకేతనాన్ని ఎగరవేసిన రాష్ట్ర స్థాయిలోనూ ఇన్స్పైర్ చేస్తున్నారని వారి ఆలోచనా ప్రవంతికి ఆకృతులని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE II ADDITIONAL DISTRICT AND SESSION JUDGE AT : VISAKHAPATNAM
CRL.A.NO. 392/2017

**Between:**
**Kottara Satya Rao** ...Appellant/accused
**AND**
**Alapati Venkata Ramana** ...Respondent/Complainant

**NOTICE**

**To,**
**Alapati Venkata Ramana,**
**S/o.Late Ram Mohana Rao,**
**Residing at door no.54-46-9/1,**
**P&T Colony,**
**Seethammadhara,**
**Visakhapatnam-13.**

Please take notice that the above named Appellant have instituted the above Crl. Appeal against you and the matter stands for your appearance. You are hereby summoned to appear in the above court in person or through Advocate duly instructed and the matter stands posted to **15-03-2018 at 10:30 A.M** for your appearance before the Honourable court failing which the Honourable Court decided under the court of law.

**B(A) DHANA LAKSHMI**
**ADVOCATE**
**VISAKHAPATNAM.**
**Cell No : 9440316202**

# పుదుచ్చేరిలో బిపిఎల్ కార్డులకే ఉచిత బియ్యం

యానాం : పుదుచ్చేరి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎరుపురంగు రేషన్ కార్డులు (బిపిఎల్) ఉచిత బియ్యం కంపెనీ ఉచిత బియ్యం పంపిణీ చేయడానికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ ఆర్. ప్రియదర్శిని తెలిపారు. పుదుచ్చేరి ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం ఉచిత బియ్యం పథకంపై పడింది. ప్రతీ నెలా 3.3 లక్షల రేషన్ కార్డులకు ఉచిత బియ్యం పంపిణీ చేయడానికి ప్రభుత్వానికి రూ. 20 కోట్లు వ్యయం అవుతున్న నేపథ్యంలో లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ ఆదేశాల మేరకు బియ్యం పంపిణీని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ఎరుపు రంగు రేషన్‌కార్డుదారులకు పరిమితం చేస్తూ పౌర సరఫరాల శాఖ తాజాగా నిర్ణయం తీసుకుంది. అభ్యంతరాలు తెలిపిన వారి విషయంలో పునర్విచారణ జరుపుతామన్నారు

## ప్రత్యేక అవసరాల పిల్లల పోటీలకు శిక్షణ

నెల్లూరు : స్పెషల్ ఒలింపిక్స్ ఏపీ, నేషనల్ స్పోర్ట్సు ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు ఖేలో ఇండియా జిల్లా స్థాయి ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఎస్ఆర్ స్పాస్టిక్స్ సెంటర్ ప్రిన్సిపల్ గురునాధరావు ఒక ప్రకటనలో తెలిపారు.ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు తర్ఫీదు ఇచ్చేందుకు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 23, 24 తేదీలలో శిక్షణను ఇస్తున్నట్లు తెలిపారు.

## ప్రశాంతి పాలిటెక్నిక్‌లో ఘనంగా ఫేర్‌వల్ వేడుకలు




అచ్యుతాపురం: స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్‌లో శుక్రవారం ఫేర్‌వల్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదిగా బ్రాండిక్స్ ఇండియా పార్ట్‌నర్ దొరస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయ సాదనకు విద్యార్దులు కృషి చేయాలన్నారు. విద్యార్దులు ప్రణాళికా ప్రకారం కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. విద్యార్ది దశనుండే మంచి నడవడికతో మెలగాలన్నారు. అనంతరం విద్యార్దులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ దర్మిరెడ్డి ప్రసాద్, ప్రిన్సిపల్ కె.శ్రీనివాసరావుతో పాటు అద్యాపకబృందం, విద్యార్దినీ, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## పథకాల అమలుకు బ్యాంకులు సహకరించాలి

యానాం : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు లక్షిత వర్గాలకు విస్తృతంగా చేరడానికి బ్యాంకర్లు సహకారం అందించాలని పుదుచ్చేరి లీడ్ బ్యాంక్ అధికారి చంద్రశేఖర్ అన్నారు. స్థానిక పరిపాలనాధికారి కార్యాలయంలో వివిధ బ్యాంకుల అధికారుల సమావేశంలో సమీక్ష నిర్వహించారు. గత మూడు నెలలో ప్రభుత్వ పథకాల కోసం బ్యాంకులు మంజూరు చేసిన రుణాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రధాన మంత్రి గృహ నిర్మాణ యోజన పథకం, ముద్ర యోజన పథకం, జాతీయ పట్టణ ఉపాధి పథకం ఆయా వర్గాల ప్రజలకు రుణాలు విడుదలచేయాలని సూచించారు. ఈ సమావేశానికి పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ జి. గౌరీసరోజ, స్టేట్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ మనోజ్‌కుమార్, ఐఓబి మేనేజర్ వెంకటేశ్వర్లు నాయక్, పుదువై బ్యాంక్ మేనేజర్ రవీందర్, ఇతర బ్యాంకుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా హంసవాహనోత్సవం



రావులపాలెం : రావులపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ అలివేలు మంగా పద్మావతి, ఆండాళ్ సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నవమ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారు చిన్న శేష వాహనంపై పుర వీధులలో ఊరేగారు. ఖండవల్లి రాజేశ్వర వర ప్రసాదాచార్యులు, వాడపల్లి కమల నాధ్ ఆచార్యులు వార్ల బ్రహ్మత్వంలో ఐశ్వర్య లక్ష్మి హోమం, వేద మంత్రోచ్ఛారణలతో శ్రీ శ్రీనివాస శరణాగతి 200 మంది గోవింద మాల ధారులతో గోవింద నామస్మరణలు చేసారు. అనంతరం భజన, కోలాట బృందాలతో రామడోలు వాయిద్యాలతో, కేరళ వాయిద్యాలతో, భక్తజన సందోహ భగవన్నామ స్మరణలతో అత్యంత వైభవంగా చిన్న శేష వాహనోత్సవం నిర్వహించారు. రాత్రి హంస వాహనోత్సవంపై గ్రామ పుర వీధులలో అంగరంగ వైభవంగా స్వామి వారు విహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పడాల పెద వెంకటరెడ్డి, పడాల బాపిరెడ్డి, మేడపాటి సూర్యనారాయణరెడ్డి, కొవ్వూరి నాగిరెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## డీలర్లు షాపులు తెరిచి ఉంచకపోతే చర్యలు

తాళ్లరేవు : ప్రభుత్వ ఆదేశాల మేరకు చౌక దుకాణాలను డీలర్లు తెరిచి ఉంచకపోతే వారిపై తగు చర్యలు తీసుకుంటామని ఎంఎస్ఓ సుబ్బారావు చెచ్చరించారు. మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో చౌక దుకాణాల డీలర్ల సమావేశాన్ని నిర్వహించారు. ప్రతీ చౌకదుకాణం నెలలో 1 నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు తెరిచి ఉంచాలన్నారు. సమయపాలన సరిగ్గా పాటించని డీలర్లకు మొదటి తప్పుగా రూ. 1,000, రెండవ తప్పుగా రూ. 1,500, మూడవ తప్పునకు రూ. 2,000, నాల్గవ సారి నిబంధనలు అతిక్రమిస్తే దుకాణాల లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లోదా జోసఫ్, ఆర్ఐ కె. కేశవ వర్మ, వీఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలలో విద్యార్థుల ప్రతిభ

తాళ్లరేవు : మండలంలోని జి. హేమవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పుణ్యవంతుల శ్రీ సాయి లక్ష్మి జ్యోతి 63వ జాతీయ స్థాయి పాఠశాలల సాఫ్ట్ బాల్ పోటీలలో ప్రతిభను కనబర్చినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు తెలిపారు. అండర్-17 బాలికల విభాగంలో బంగారు పతకం సాధించిందన్నారు.

విద్యార్థినిని పాఠశాల ఉపాధ్యాయుల బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కలవల శ్రీను, మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రబీ సాగుకు విత్తనాలు పంపిణి



రావులపాలెం : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం భారతీయ ఆహార భద్రతా మిషన్ పథకంలో భాగంగా రబీ వరి సాగుకు అపరాలను రైతులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిపి కోట చెల్లయ్య, జెడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్‌లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఎమ్‌పిపి మాట్లాడుతూ రబీ వరి సాగు కోత అయిన తరువాత ప్రభుత్వం అందజేసే ఉచిత అపరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. మినుములు పియు 31 రకం, పెసలు ఎమ్‌హెచ్ 421, ఐపిఎమ్ 02-04 రకాలు కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని ఏఓ బి. మీన తెలిపారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డుతో మండల వ్యవసాయ శాఖాధికారిని సంప్రదించాలన్నారు. ప్రస్తుతం రబీ సీజన్‌లో రైతులు ముందస్తుగా నాట్లు వేయడం వల్ల వేసవి అపరాల సాగుకు అనువుగా ఉన్నందున మినుములు, పెసలు, పిల్లి పెసర్లు, జనుము, జీలుగు విత్తనాలు అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎమ్‌పిపి దండు సుబ్రహ్మణ్య వర్మ, ఎమ్‌పిటిసి కొండేపూడి రామకృష్ణ, సర్పంచ్ పోతుమూడి విజయలక్ష్మి, టిడిపి ఇన్‌చార్జ్ కుడుపూడి శ్రీనివాస్, ముమ్మిడివరప్పాడు సర్పంచ్ నిచ్చెనకోళ్ళ వెంకటేష్, నానిబాబు, నాగ గోవిందు, సాయి మణికంఠ రైతులు పాల్గొన్నారు.

## విజయసాయిరెడ్డి ఒక ఆర్థిక నేరగాడు

### - ఎమ్మెల్యే వర్మ



పిఠాపురం : శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ మాట్లాడుతూ విజయసాయి రెడ్డి ఒక ఆర్థిక నేరగాడు, ఒక ఫోర్ ట్వంటీ అని అన్నారు. ఈ రోజు జగన్ మోహన్‌రెడ్డి మరియు విజయసాయిరెడ్డి కలిసి రాష్ట్రాన్ని దోచుకున్న ఘనత వారి ఇద్దరిదేనని, ఇటువంటి ఫోర్ ట్వంటీలు ఒక శచ్చీలుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గురించి, ఢిల్లీ సర్వీసు అయిన కేంద్ర సర్వీసును వదలి వచ్చిన సతీష్ చంద్రని విమర్శించడం చాలా అన్యాయమని, వీరు తక్షణం క్షమపణ చెప్పాలని అన్నారు. వీరు ప్రభుత్వంలోకి వచ్చే పరిసస్థితిలేదని విజయసాయిరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి ఇద్దరు రాజమండ్రి సెంట్రల్ జైల్‌కి వెళ్ళడం ఖాయమని అక్కడ ఖైదీలకు సేవ చేయడం ఖాయమని అన్నారు. ఆఖరికి విజయసాయిరెడ్డి, జగన్‌మోహన్ రెడ్డితోబాటు హిందు టెక్స్ స్కామ్‌లో భారతదేశ ప్రధానికి కూడ నోటిసులు వచ్చి, భారతదేశ ప్రతిష్టను దిగజార్చే పరిస్థితిని విజయసాయిరెడ్డి, జగన్ మోహన్ రెడ్డిలు తీసుకొచ్చారని తెలియచేశారు. ఇటువంటివారిని రాష్ట్రం నుంచి వెలివేయాలని అన్నారు. అటు సతీష్ చంద్రని, ఆడిషనల్ డిజే వెంకటేశ్వరరావుని ఈ రాష్ట్రం కష్టాలలో వుందని, ఈ రాష్ట్రం భవిష్యత్ గురించి పని చేస్తున్నారని అన్నారు. అధికారులు 60 సం।వత్సరాలుంటారు, ప్రభుత్వాలు 5 సంవత్సరాలుంటాయి. ఇటువంటి దొంగలను జైల్లో పెట్టాలని, విజయసాయి రెడ్డి రాజ్యసభ ఎం.పి స్థాయిని దిగజార్చారని, ఎం.పి. పధవిని జగన్ మోహన్‌రెడ్డికి రూ.200 కోట్లు ఇచ్చి కొనుకున్నారని, అయినప్పటికి ఎమ్మెల్యేలు ఓటు వెయ్యకపోతే వాళ్ళ కాళ్ళు పట్టుకుని గెలిచిన ఒక ఆర్థిక నేరగాడు విజయసాయి రెడ్డి అని అన్నారు. త్వరలోనే ఇద్దర్ని లోపల పెట్టకపోతే సతీష్ చంద్రని కాని, మిగిలిన అధికారులను గాని, కలెక్టర్ అహమద్‌బాబుగారిని, వైజాగ్ ఎయిర్ పోర్ట్‌లో డి.జి.పిని బెదిరించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డి, విజయుం సాయిరెడ్డిలకు ఉందని, రాష్ట్రాన్ని ముందుకు వెళ్ళనీయకుండా అడ్డుపడుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏలేరు నీటిసంఘం అధ్యక్షుడు రెడ్డెం భాస్కరరావు, మున్సిపల్ ఛైర్మన్ కరణం చిన్నారావు, గుడా డైరెక్టర్ పిల్లి రవి కుమార్, పాదగయ ఛైర్మన్ కొండేపూడి సూర్య ప్రకాష్, కౌన్సిలర్లు కొరుప్రోలు శ్రీనివాస్, చోడిశెట్టి శేషగిరి, మసకపల్లి రాజా, ఎలుబండి రాజారావు, ఎలుబండి ప్రభు, జైగణేష్ దేవస్థానం ఛైర్మన్ కోడిగుడ్ల పెదబాబు, కూరాకుల పుల్లయ్య పాల్గొన్నారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో కలిసి స్థానిక సర్కిల్ ఇనస్పెక్టరు ఆఫ్ పోలీస్ కార్యాలయంనకు వెళ్ళి విజయసాయి రెడ్డిపై తగిన చర్యలు తీసుకొని అరెస్ట్ చేయాలని పిఠాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రెడ్డెం భాస్కరరావు సర్కిల్ ఇనస్పెక్టరునకు పిర్యాదు ఇచ్చారు.

## ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హోమం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వనదేవతగా పూజలు అందుకొంటున్న వనదుమ్మవారి గుడిలో ఘనంగా చండీ హోమం నిర్వహించారు.ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా,పుణ్యవచనం అమ్మవారికి ముల మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు.11గం.లకు పూర్ణహుతి గావించారు.అనంతరం సుగంధ ధ్రవ్యాలను ఆలయ ఈవో మారెడ్డి.జితేంద్ర హోమ గుండంలో వేసారు.పూజా కార్యక్రమాలను ప్రధాన అర్చకులు గాడేపల్లి. సత్యనారాయణ, చల్లపల్లి. ప్రసాద్ తదితరులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎఇవో వైయస్ఆర్.మూర్తి, పోల్నాటి.లక్ష్మీనారాయణ,ఆలయ సిబ్బంది,గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.అనంతరం భక్తులకు తీర్ధ, ప్రసాదాలు అందజేసారు.

## స్వర్ణకారులకు ఆర్డీజన్‌కార్డులు పంపిణీ



అమలాపురం: తూర్పు గోదావరి జిల్లా స్వర్ణ కార సంఘం సమావేశం కాకినాడ ఎన్‌జిఓ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో కాకినాడ ఎంపి తోట నరసింహం, ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, మేయర్ పావనీ తిరుమల కుమార్ , బిజెపి జిల్లా అధ్యక్షులు యెనిమిరెడ్డి మాలకొండయ్య, హస్తకళలు డైరెక్టర్ ధనుర్ సివిలు చేతులుమీదుగా సుమారు 600మంది స్వర్ణకారులకు ఆర్డీజన్ కార్డులను పంపిణీచేశారు. అలాగే రూ.10వేలు విలువ కలిగిన టూల్‌కిట్స్‌న‌ను స్వర్ణకారులకు అందజేశారు. ఈ సమావేశంలో జెసి రాధాకృష్ణ, రాష్ట్ర స్వర్ణకారుల సంఘ అధ్యక్షులు కర్రి వేణుమాధవ్‌తోపాటు జిల్లాలోని బాంకర్సు, ఎల్ఐసి విభాగానికి చెందినవారు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు, నాయకులకు, పాత్రికేయులకు, స్వర్ణకారులకు జిల్లా స్వర్ణకార సంఘ అధ్యక్షులు తామరపల్లి దుర్గా ప్రసాద్, ప్రధాన కార్యదర్శి వీర్ని ఉమా మహేశ్వరరావు(శేషుబాబు) కృతజ్ఞతలు తెలియజేశారు.

# కార్డులకు తప్పని ప'రేషన్'

**- ఏరు దాటేవరకు ఏటి మల్లన్న.. ఏరు దాటాక బోడి మల్లన్న - ఇదీ కొత్త రేషన్ కార్డు మంజూరులో ప్రభుత్వ తీరు**

**- కొత్తగా పెళ్ళైన వారి పరిస్థితి అయోమయం... గందరగోళం... - పట్టించుకోని అధికారులు.. చోద్యం చూస్తున్న ప్రభుత్వం..**

పిఠాపురం : ఏరు దాటేవరకు ఏటి మల్లన్న.. ఏరు దాటాక బోడి మల్లన్న అన్నట్లు కొత్త రేషన్ కార్డుల మంజూరులో టీడీపీ ప్రభుత్వ తీరు కొట్టొచ్చినట్లు కనబడుతోంది. కొత్తగా పెళ్లైన వారి పరిస్థితి గందరగోళంగా మారింది. తండ్రి పేరుతో వున్న రేషన్ కార్డులో పేరు తొలగించిన అధికారులు తిరిగి వారికి కొత్త కార్డులు మాత్రం మంజూరు చేయడం లేదు. పైగా ప్రజా సాధికార సర్వేలో మీ పేరు నమోదై వుండదని అధికారులు వంకలు చెప్పి తప్పించుకుంటున్నారు. ఫలితంగా ఉన్న కార్డు పోయి... కొత్త కార్డులు రాక నానా ఇబ్బందులు పడుతున్నారు. వాస్తవానికి జన్మభూమి కార్యక్రమాలు జరిగేంత వరకు ప్రతి ఒక్క కుటుంబానికి రేషన్ కార్డు అందిస్తామని చెప్పిన ప్రభుత్వం, జన్మభూమి అనంతరం కొత్త కార్డులకు మొండి చేయి చూపడం అటుంచి తెలివిగా వున్న కార్డుల్లో పేర్లను తొలగించి రేషన్ సరుకులను మిగుల్చుకుంటోంది. ముఖ్యంగా తూర్పుగోదావరి జిల్లాలో పిఠాపురం నియోజకవర్గంలో రేషన్‌కార్డు లేనివారికి కొత్త కార్డులను అందించడం కలగా మారింది. జన్మభూమిలో స్లిప్ట్ కార్డుల కింద కొత్త రేషన్ కార్డులు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం చివరికి మొండిచేయి చూపుతోంది. పైగా సాధికార సర్వేలో వేరుకాపురం ఉన్నట్లు నమోదు చేసుకోవాలని, లేదంటే గతంలోని కార్డుల్లోనే కొనసాగాలంటూ అధికారులు సూచిస్తున్నారు. సాధికార సర్వేలో నమోదుకు వెళితే ఆ విధానం చేపట్టడం కుదరదని సంబంధిత అధికారులు తేల్చి చెబుతుండడంతో పేదలు కొత్త కార్డులపై ఆశలు వదులుకోవాల్సి వస్తోంది. జిల్లాలో ఈ ఏడాది జనవరికి దాదాపు లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఉండగా, ఐదో విడత జన్మభూమి సమయానికి మరో కొన్నివేల కొత్త రేషన్ కార్డులను మాత్రమే ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో ప్రజలు ప్రతీ గ్రామ సభలో రేషన్ కార్డులు మంజూరు కాలేదంటూ పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టడంతో పాటు అధికారులను, ప్రజాప్రతినిధులను నిలదీసినా ఉపయోగంలేకపోయింది. ముఖ్యంగా కొత్తగా వివాహం చేసుకుని కుటుంబం నుంచి విడిపోయి వేరుకాపురం పెట్టుకున్న వారికి కొత్త కార్డులు ఇవ్వడంలో ప్రభుత్వం మొండిచేయి చూపిందన్న విమర్శలు సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి.

**- తప్పని తిప్పలు**

కొత్త రేషన్ కార్డులు పొందాలనుకునే వారికి తిప్పలు తప్పడం లేదు. జన్మభూమి గ్రామ సభలో మాత్రం అధికారులు స్లిప్ట్ కార్డుల కింద జనవరి 25 నుంచి మీ-సేవా కేంద్రాల ద్వారా కొత్త రేషన్‌కార్డులు పొందే విధంగా వెసులుబాటు కల్పిస్తున్నట్లు ప్రకటించారు. జన్మభూమి ముగిసాక ప్రభుత్వం స్లిప్ట్‌కార్డులపై ఆశలను గల్లంతు చేస్తోంది. దీనిపై దరఖాస్తుదారులు అధికారులను ప్రశ్నిస్తే, ఒకసారి సాధికార సర్వే వెబ్‌సైట్ ఓపెన్ కాదని, నమోదు కుదరదని, మరోసారి వేరు కాపురం ఉన్నట్లు నమోదు చేసుకోవాలని చెప్పడం గమనార్హం. దీంతో తిరిగి పాత కార్డుల్లోనే వారి పేర్లను కొనసాగించుకునేందుకు కూడా మరో మారు దరఖాస్తు చేసుకోవాల్సి వస్తోంది.

**- ప్రభుత్వం పక్కా మోసం**

కుటుంబాల నుంచి వివాహనంతరం వేరుపడి కొత్త కాపురాలు పెట్టుకున్న, ఉమ్మడి కుటుంబం నుంచి వేరు పడిన వారికి స్లిప్ట్ కార్డులు మంజూరు చేయడంలో ప్రభుత్వం మొండిచేయి చూపింది. ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తే వచ్చే నష్టమేమి లేదు. అయితే ఈ కొత్త కార్డుల ద్వారా పక్కా గృహాలు, వివిధ పథకాల ఫలాలను పెంచాల్సి వస్తుంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం జిల్లాలో మొత్తం దాదాపు కొన్నివేలకు పైగా స్లిప్ట్ కార్డులను రద్దు చేసినట్లు తెలుస్తోంది. కొత్త కార్డులు కావాల్సిన వారు విడిగా కాపురం ఉన్నట్లు సాధికార సర్వేలో నమోదు చేసుకుని ఉండాలని మెలిక పెడుతోంది. రేషన్ కార్డుల మంజూరు వ్యవహారం ఏమిటో అధికారులకే అర్థం కాక తలలు పట్టుకుంటూ నోటికి ఏది వస్తే అది చెబుతూ తీవ్ర కాలయాపన చేస్తున్నారు. అయితే ఇది పేదలను పక్కాగా మోసం చేయడమేనని పలువురు తీవ్ర విమర్శలు చేస్తున్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం రేషన్ కార్డుల మంజూరులో నిర్లక్ష్యం వీడి ప్రజలకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

**- జన్మభూమి కమిటీలదే హవా..!**

ప్రభుత్వం నుంచి పేదలకు అందవలసిన పథకాలను జన్మభూమి కమిటీకి అప్పజేప్పడంతో వారి ఇష్టానుసారం నడుచుకోవడం, ఏమి ఏరుగనట్టు అధికారులు వారికి ఒత్తాసు పలకడం జరుగుతుంది. జన్మభూమి కమిటీల వల్ల పేద ప్రజలకు ఎటువంటి లబ్ధిచేకురడంలేదని, కమిటీ సభ్యులకు మంతనాలు జరిపేవారికే లబ్ధిచేకూరుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జన్మభూమి కమోటీపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించి తగుచర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## అగ్ని ప్రమాదంలో రూ.2 లక్షలు ఆస్తి నష్టం

ఆలమూరు :- మండల పరిధి చొప్పెల్ల గ్రామంలో శుక్రవారం తెల్లవారు జామున జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు కుటుంబాలు నివశిస్తున్న తాటియాకుల యిల్లు దగ్ధమై రూ. 2 లక్షలు విలువగల ఆస్థి నష్టం జరిగింది. వివరాలలోకి వెళితే చొప్పెల్లలోని అనుసూరి మంగ, పిల్లి వెంకటలక్ష్మిలు నిశిస్తున్న తాటియాకుల యిల్లు ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించి, ఇంటిలో వున్న కట్టుబట్టలతో సహా కాలి బూడిదయ్యాయి. బాధితులు ఇద్దరూ వితంతువులు. పొలంలో పనిచేసుకుని జీవించేవారు. దీంతో శుక్రవారం తెల్లవారు జామున ఉదయం 5-30 గంటల సమయంలో వంట చేసుకుంటుండగా పొయ్యిలోని నిప్పురవ్వలు చెదిరి పైకప్పుకి అంటుకుని కాలిపోవటం గమనించి ఇంటిలోని వారు బయటకు రావడంతో ప్రాణాపాయం తప్పించుకోగా ఇంటిలోవున్న మొత్తం సామాన్లు, కట్టుబట్టలు కాలి బూడిద అవ్వడంతో రెండు కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. ప్రమాదం తెలిసిన వెంటనే మండపేట అగ్నిమాపక దళం వచ్చి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రమాద బాధిత కుటుంబాలకు సర్పంచ్ మెర్ల సత్యవతి గోపాలస్వామి 25 కేజీలు బియ్యం, రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేసారు. అలాగే ప్రభుత్వం తరపున ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీలు బియ్యం, తహశీల్దార్ కె.పద్మావతి ఆదేశాలు మేరకు ఆర్.ఐ. ఎమ్.జానకిరాఘవ, విఆర్వో టి.సూర్యప్రకాశరావులు అందజేసారు.

# నగరాన్ని నిత్యనూతనంగా తీర్చిద్దండి

## జి.వి.ఎం.సి. కమిషనర్ హరినారాయణన్






విశాఖపట్నం: విశాఖ నగరాన్ని నిత్యనూతనంగా పరిశుభ్రంగా నిర్వహించాలని జివిఎంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్రపర్యటనలో భాగంగా ప్రధాన రహదారులు, పెట్టుబడిదారుల సదస్సు ప్రాంగణం, ఆర్కే బీచ్, స్కల్పచర్ పార్క్ ప్రదేశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బీచ్‌లో హెక్సీ - 24 సైకిళ్లను పరిశీలించారు. అనంతరం పార్కులో పేరుకుపోయిన డెబ్రిస్‌ను వెంటనే తొలగించాలని ఆదేశించారు. తొలుత నడకదారుల చెర్మలను మరింత మెరుగుపరచాలని, మరింత ఆకర్షణీయంగా రూపొందించాలని ఎస్.ఇ. వినయ్‌కుమార్‌ను ఆదేశించారు. పార్కులలో పిల్లలు ఆడుకునే ఎక్విప్‌మెంట్‌ను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జోనల్ కమిషనర్ నలన్నయ్య, ఇ.ఇ. గణేష్‌కుమార్, డి.ఇ. శ్రీనివాస్, ఎసిపి సత్యనారాయణ తదితరులు పర్యటనలో పాల్గొన్నారు. తొలుత అయికాం డైరెక్టర్ ప్రభు తదితరులతో సైక్లింగ్‌పై చర్చించారు. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు సైకిళ్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.



కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ గా ఉన్న వై శ్రీనివాసరావు కు నెల్లూరు జిల్లా సూళ్లూరి పేట మున్సిపల్ కమిషనర్ గా అదనపు బాధ్యతలు స్వీకరించారు.

# 3 బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు

## ఏపీ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమ



జి.కొండూరు : నియోజకవర్గంలో బుడమేరుపై 3 వంతెనలు ఒక్కొక్కటి సుమారు రూ.6.50 కోట్లతో నిర్మాణాలు మరియు శాంతినగర్ ఈలప్రోలు గ్రామాల మధ్య రూ. 2.50 కోట్లతో సూపర్ పాసేజ్ వెరసి రూ. 22 కోట్లతో చేపడుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. శుక్రవారం నాడు సాయంత్రం మండలంలోని కట్టుబడిపాలెం, కవులూరు గ్రామాల్లో సుమారు 103 ఇళ్ల పట్టాలను మంత్రి ఉమా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉమా మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుండి మార్చి 15వ తేదీ వరకు ఎన్టీఆర్ గృహ నిర్మాణ శంకుస్థాపన మహోత్సవాలలో భాగంగా సుమారు 3 లక్షల ఇండ్లకు శంకుస్థాపన రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్నట్లు మంత్రి వివరించారు. పేదలకు ఇచ్చే ఇళ్ల పట్టా రూ. 4 నుండి 5 లక్షల విలువైనదిగా సుమారు 103 మందికి రెండు గ్రామాల్లో అందజేస్తున్నట్లు తెలిపారు. 4 లక్షల మంది మహిళలను గుర్తించి మీకు ఉద్యోగాలు ఇచ్చారని, 23వ తేదీ ముఖ్యమంత్రి స్వయంగా సాధికార మిత్రలతో మాట్లాడనున్నారని అన్నారు. జీవో నెంబర్ 388 తో రాష్ట్రంలో 1 లక్ష పట్టాలు, జిల్లాలో 60 వేల పట్టాలు సిద్ధం చేశామని తెలిపారు. ఎన్ని పనులు కావాలంటే అన్ని పనులు చేసి పెడతానని, నాయకులు, ప్రజాప్రతినిధులు పేదవాళ్లకు పని చేయండని సూచించారు. గ్రామాల్లో ఇన్ని సీసీ రోడ్లు ఏనాడైనా చూసారా అని ప్రజలను మంత్రి ఉమా అడిగారు. మా పెళ్లిళ్లు 2019 మార్చిలో... ఉన్నాయని ఇప్పుడేమి లేవని గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులు చెప్పేందుకే వచ్చానని పేర్కొన్నారు.

# కోహ్లీసేనతో సఫారీ చివరి టీ20 పోరు నేడు

కేప్‌టౌన్: ఇక చావో రేవో తేల్చుకునే సమయం వచ్చేసింది. శనివారమే భారత్, దక్షిణాఫ్రికాల మధ్య చివరి టీ20 పోరు. సిరీస్ 1-1తో సమం కావడంతో కేప్‌టౌన్‌లో జరుగుతున్న మూడో మ్యాచ్ నిర్ణయాత్మకంగా మారింది.

రెండో టీ20లో హెన్రిచ్ క్లాసెన్, జేపీ డుమిని ఆతిథ్య జట్టుకు విజయం అందించి సిరీస్‌ను రసవత్తరంగా మార్చేశారు. తాము ప్రత్యర్థి జట్టు నుంచి ఇలాంటి పోటీనే కోరుకుంటున్నామని కోహ్లీ అన్నాడు. ఈ నేపథ్యంలో చివరి పోరులో రెండు జట్లు నువ్వా నేనా అన్నట్టు తలపడే అవకాశాలున్నాయి.

మొత్తంగా అభిమానులు పరుగుల పండగ చూడబోతున్నట్టే అనిపిస్తోంది! మ్యాచ్ గెలిస్తే కోహ్లీసేన దక్షిణాఫ్రికా గడ్డపై రెండు సిరీస్ గెలిచిన జట్టుగా చరిత్ర సృష్టించనుంది.

**బౌలింగ్‌పైనే భారం**

టీమిండియా బ్యాటింగ్ పరంగా ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోవడం లేదు. ఓపెనర్ రోహిత్ శర్మను మినహాయిస్తే టాప్ ఆర్డర్, మిడిలార్డర్ బాగానే ఉంది. ధావన్, కోహ్లీ, మనీశ్ పాండే, ధోనీ, రైనా చక్కని ఫామ్ కనబరిచారు.


స్వచ్ఛ ధన అభియాన్ OPERATION CLEAN MONEY

కోట్ చేయండి మీ

మీ ఆదాయ పన్ను రాబడిని మీరు ఫైల్ చేశారా

ఆదాయ పన్ను రాబడులు ఫైల్ చేయుటకు చివరి అవకాశం

31 మార్చి, 2018

ఆదాయ పన్ను విభాగము వారు బ్యాంకు ఖాతాల్లో పెద్ద మొత్తములో లావాదేవీలు / అధిక మొత్తము జమ చేసినప్పటికీ **ఆ.సం. 2016-17 మరియు 2017-18 లకు ఆదాయపు పన్ను రాబడులను ఫైల్ చేయని** వారిని అధిక సంఖ్యలో గుర్తించారు.

*ఆదాయ పన్ను తప్పక ఫైల్ చేయాల్సిన వారు :*

- అన్ని పరిశ్రమలు, భాగస్వామ్య సంస్థలు, ఎల్‌ఎల్‌పిలు
- ట్రస్టులు, సంఘాలు, రాజకీయ పార్టీలు (పన్ను మినహాయింపు ఆదాయమును మించి పన్ను వర్తించు కనీస ఆదాయము కల్గిన వారు)
- రూ. 2.5* లక్షలు కంటే అధిక ఆదాయము కల్గిన వ్యక్తులు & హెచ్‌యుఎఫ్‌లు [ వయోజనులకు, రూ. 3 లక్షలు (60 సంవత్సరాల నుంచి 80* సంవత్సరాలు) మరియు రూ. 5* లక్షలు (వయస్సు 80 సంవత్సరాలు లేదా ఎక్కువ) ]

*గమనించండి :*

- మీరు మీ బ్యాంకు ఖాతాల్లో అధిక మొత్తములో నగదు జమ చేసినచో / పెద్ద మొత్తపు లావాదేవీలు చేసినచో, దయ చేసి మీ ఆదాయపు పన్ను రాబడులను ఫైల్ చేయునప్పుడు దీనిని గమనించగలరు.
- ఫైలింగు చేయకపోవుట లేదా ఆదాయపు పన్ను రాబడులను తప్పుగా ఫైల్ చేయుట జరిమానా మరియు శిక్షలకు దారితీయును.

గుర్తుంచుకోండి :
ఆ. సం. 2016-17 మరియు
ఆ. సం. 2017-18 మరియు
ఆ. సం. 2016-17 యొక్క సవరించిన రాబడులు (ఆలస్యంగా ఫైల్ చేసినచో వడ్డీతో సహా) ఫైల్ చేయుటకు గడువు
31 మార్చి, 2018

మీ ఆదాయ పన్ను రాబడులను, సులభముగా మరియు సురక్షితంగా ఫైలు చేసేందుకు ఇ-ఫైలింగ్ పోర్టల్ https//incometaxindiaefiling.gov.in నకు లాగాన్ అవ్వండి

davp 15401/13/0108/1718

@IncomeTaxIndia

దర్శించండి : www.incometaxindia.gov.in www.cleanmoney.gov.in

డౌన్‌లోడ్ "ఆయ్‌కార్ సేతు" పన్ను చెల్లింపుదారుల సేవల మాడ్యూల్ & మొబైల్ అప్లికేషన్

INCOME TAX DEPARTMENT

ఆదాయపు పన్ను విభాగము
కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి



VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# స్టీల్ ప్లాంట్‌ను సందర్శించిన ప్యానల్ ఆఫ్ జడ్జీల బృందం





గాజువాక : ఆర్ఐఎన్ఎల్ విశాఖ ఉక్కుకర్మాగారాన్ని 10మంది సభ్యుల గల ప్యానల్ ఆఫ్ జడ్జీల బృందం సందర్శించింది. గురువారం విచ్చేసిన బృందం 3రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ప్లాంట్‌ను పరిశీలించింది. ప్రధాన మంత్రి ట్రోఫీ 2016-2017 సం.నికి ఆర్ఐఎన్ఎల్ యొక్క పనితీరును అంచనావేయడానికి ప్యానల్ ఆఫ్ జడ్జీలుగా వి.ఎస్.జైన్(సెయిల్ మాజీ చైర్మన్), ఏపి చౌదరి(ఆర్ఐఎన్ఎల్ మాజీ చైర్మన్), జస్టిస్ ప్రీతంపాల్ (పంజాబ్ అండ్ హర్యానా హైకోర్టు రిటైర్డ్ జడ్జి), కెఏపి సింగ్(బోకోరో స్టీల్ ప్లాంట్‌మాజీ సి.యం.డి), వి.శ్యామ్‌సుందర్ (దుర్గాపూర్ స్టీల్ ప్లాంట్ మాజీ ఎండి), హెచ్.ఎం.నెరూర్‌కర్(టాటాస్టీల్ మాజీ ఎం.డి) నీరు అబ్రోల్ (నేషనల్ ఫెర్టిలైజర్స్ మాజీ ఎం.డి), రాజన్‌దాస్(ఐఐఎం కోలకత్తా మాజీ ప్రొఫెసర్) గోపాల్ సుబ్రమణ్యం (ఎల్‌అండ్‌టి కొమత్సవ మాజీ సీఈఓ), ఐ.వి.రావు (మారుతి సుజికీ మాజీ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లు పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా ఉక్కు పరిపాలన భవనంలో జరిగిన కార్యక్రమంలో స్టీల్ ప్లాంట్ యాజమాన్యం వారికి కార్పోరేట్ ప్రజంటేషన్ ద్వారా ప్లాంట్ పనితీరును వివరించారు. అనంతరం బృంద సభ్యులు స్టీల్‌ప్లాంట్ సి.యం.డి. ఇతర డైరెక్టర్లుతో సమావేశమయ్యారు. ఈ సందర్బంగా సిం.యం.డి మాట్లాడుతూ ప్లాంట్ విస్తరణ ఆధునీకరణ పనులు పూర్తి చేసుకుందని అన్ని యూనిట్ల నుంచి ఉత్పత్తి జరిగే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్లాంట్ చేపట్టిన విస్తరణ పనులు ఆధునీకీకరణ పట్ల బృంద సభ్యులు అభినందనలను తెలిపారు. మరోవైపు బృంద సభ్యులు మోడల్‌రూం, అవార్డుల గ్యాలరీ, ప్లాంట్‌లోని కొన్ని విభాగాలను సందర్శించి నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులుతో మాట్లాడారు. ఎసిఆర్ దాస్( కన్సల్టెంట్), బి.సుధాకర్ (కో-అర్డినేటర్ )లు పర్యటనకు ప్రాతినిధ్యం వహించారు.



# సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడండి

కొయ్యూరు : మండల కేంద్రంలో ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ముందుగా జెడ్‌పిటిసి గాడి శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ సర్వసభ్య సమావేశంకు రాని అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్‌లో ఉన్న చంద్రబాబునాయుడు కోట్లాది రూపాయలు నిధులు సిసి రోడ్లు, మెటల్ రోడ్డుకు సుమారు 50 కోట్లు, మెటల్ రోడ్డుకు రూ.8 కోట్లు మంజూరు చేసిందన్నారు. ప్రభుత్వ సంక్షేమపథకాలనవు పూర్తిగా ప్రజల్లోకి తీసుకోవాలన్నారు. వైస్ ఎంపిపి రాజేశ్వరి మాట్లాడుతూ గత నాలుగు సార్లు జరిగిన సమావేశంకు ఎందుకు చెప్పలేదని ఎంపిడిఒను నిలదీశారు. మండలానికి ఎన్ని ఇల్లు వచ్చాయి, ఎన్ని పింఛన్లు మంజూరయ్యాయి తెలియ జేయలేదంటూ మండిపడ్డారు.

ఎంపిపి సత్యనారాయణ మాట్లాడుతూ వేసవి సమీపిస్తునందున అన్ని పంచాయతీలో మంచినీటి కొరత లేకుండా చూడాలన్నారు. మరమ్మత్తులు ఉన్న బోర్లను వెంటనే మరమ్మత్తుల చేయించాలన్నారు. వ్యవసాయశాఖ ఏఒ విజయలక్ష్మి మాట్లాడుతూ 13 ట్రాక్టర్లు మంజూరు అయ్యాయని, 8 పవన్ ట్రిల్లర్‌కి నాలుగు లబ్ధిదారులకు ఇచ్చామన్నారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమాదేవి, ఐఒఆర్‌డి వరలక్ష్మి, ఏటిడబ్ల్యూఒ శ్రీనివాసరావు, ఎంఇఒ బోడం నాయుడు, సిడిపిఒ గౌతమితో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కెఎల్‌పురంలో చంద్రన్న బీమా పంపిణీ

నర్సీపట్నం : చంద్రన్న బీమా ఎంతో ఉపయోగకరమని ఎంపిపి సుకల రమణమ్మ అన్నారు. ఒఎల్‌పురం పంచాయతీ కెఎల్‌పురంలో కొల్లి జగద(53) ఇటీవల మరణించింది. దీంతో తక్షణ సహాయంగా రూ.5వేల నగదును కొల్లి అప్పలనాయుడుకు ఎంపిపి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు గెడ్డం వీర్రాజు, ఒఎల్‌పురం గ్రామ టీడీపీ అధ్యక్షులు గెడ్డం వరహారాజుమల్లు, జన్మభూమి కమిటీ సభ్యులు గెడ్డం రమణ, బీమా మిత్ర తిర్రె మమత పాల్గొన్నారు.

# కిలో దాణా రూ.3.50లకే రాయితీపై సరఫరా

రోలుగుంట : పాడి పశువులకు అవసర మయ్యే దాణాను దాణామృతం పథకం పేరిట పశుసంవర్ధకశాఖ ప్రస్తుతం నూతనంగా అందుబాటులోకి తీసుకువచ్చిందని రోలుగుంట పశువైద్యులు అనిల్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు.

ప్రస్తుతం పశుదాణాను రాయితీపై అందిస్తుందని ఒక్కొక్క కేజి రూ.12.50 కాగా రాయితీపై ప్రభుత్వం రైతులకు రూ.3.50లకే అందిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రోజుకు ఒక్కొక్క పశువుకు 12కిలోల పశుదాణా అవసరం అవుతుందని, రానున్న వేసవిలో రైతులకు ఇది పాడి రైతులకు అండగా ఉంటుందన్నారు. ఈ పథకం ప్రస్తుతం ఎస్సీ లబ్ధిదారులకు మాత్రమే అందుబాటులో ఉందని తెలిపారు.

రోలుగుంట మండలానికి 5వేల టన్నులను సరఫరా చేయడానికి ప్రభుత్వం లక్ష్యంగా ఏర్పాటు చేసిందన్నారు. ఆసక్తి గల రైతులకు పశువైద్య కేంద్రాన్ని సంప్రదించి మీ సేవా కేంద్రాల్లో చలానా కట్టాలని సూచించారు.

# వృద్ధుల సంక్షేమానికి ట్రిబ్యునల్ ఏర్పాటు

విజయనగరం: వృద్ధుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో సీనియర్ సిటిజన్ ట్రైబ్యునల్, లీగల్ ఎయిడ్ క్లినిక్‌లను ఏర్పాటు ఏర్పాటుచేశామని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఎం.శ్రీహరి తెలిపారు. వాటి తీరుతెన్నులు పరిశీలించేందుకు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వృద్ధుల సేవల కోసం కేటాయించిన సీనియర్ అసిస్టెంట్ చిరంజీవిరావు విధుల్లో లేకపోవటంతో పాటు రెండు నెలలుగా విధులను సక్రమంగా నిర్వర్తించటం లేదని గమనించారు. వృద్ధుల సంక్షేమం కోసం ఆర్డీఓ, కలక్టరేట్ కార్యాలయాల్లో సీనియర్ సిటిజన్స్, అప్పిలేట్ ట్రిబ్యునళ్ళు ఏర్పాటు చేశామని వృద్ధుల నుంచి వచ్చిన సమస్యలు ప్రత్యేకంగా పరిగణించి, పరిష్కారానికి కృషి చేసి అవసరమైన న్యాయం న్యాయస్థానం ద్వారా పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఎం.తాటిరాజు పాల్గొన్నారు.

## విజృంభిస్తున్న డయేరియా

యలమంచిలి రూరల్ : డయేరియా పీడితులతో యలమంచిలి ఆసుపత్రి కిటకిటలాడుతోంది. యలమంచిలి ప్రభుత్వాసుపత్రికి డయేరియాతో పది మంది చికిత్స కోసం తరలివచ్చారు. అందరికీ చికిత్స చేసి తగు సూచనలు చేసిన వైద్యులు కొందరినిమాత్రం ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో ఉండాల్సిందిగా సూచించారు. వాతావరణంలో నెలకొన్న మార్పుల వల్ల సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు తెలిపారు. శుచి, శుభ్రత పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు.

## 25న నవోదయ నమూనా పరీక్ష

రావికమతం : ఈ నెల 25న రావికమతం హైస్కూల్‌లో నవోదయ నమూనా పరీక్ష నిర్వహిస్తున్నట్లు రామానుజ ఇనిస్టిట్యూట్ మేథమెటిక్స్ అండ్ సైన్స్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆ రోజు 9 గంటలకు ఈ పరీక్ష 4, 5 తరగతుల విద్యార్థులకు నిర్వహిస్తా మన్నారు. ఆసక్తి గల విద్యార్థులు రూ.100 చెల్లించి పాల్గన వచ్చునని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు రామచంద్రరాజు తెలిపారు.

## ఘనంగా అడవిరాజుబాబు పండుగ

నాతవరం : మండలంలో పలు గ్రామాల్లో ఘనంగా అడవిరాజుబాబు పంగను నిర్వహించారు. నాతవరం, చమ్మచింత, జగ్గంపేట, పికెగూడెం, మన్యపురట్ల గ్రామాల్లో ఉదయం నుంచి అడవిరాజుబాబులకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. పండుగలసందర్భంగా గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.

## సైన్సు ఫెయిర్ ప్రారంభం

రోలుగుంట :కొండలం గ్రామంలో గల జెడ్పీ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని ఎంఇఒ కిరణ్మయి ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్ మండలంలో శరభవరం, కొంతలం గ్రామాల్లోని యుపి.స్కూల్ నుండి 40 మంది, సైన్సు గణితం, హిందీ, సబ్జెక్టులకు సంబంధించిన నమూనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే ఎదగాలన్నారు. ఇటువంటి సైన్సు ఫెయిర్‌లో పాల్గొంటే మంచి పరిజ్ఞానం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమణ, ఉపాధ్యాయులు బి.రాఘవనాయుడు పాల్గొన్నారు.

# ప్రత్యేక హోదా కోసం నిరంతర పోరాటం

భీమునిపట్నం : తగరపువలస ప్రత్యేక హోదా కోసం వైఎస్సార్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని వైఎస్సార్ పార్టీ భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని నిర్మల అన్నారు. వైకాపా విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో చిట్టివలస జ్యూట్ మిల్ కళ్యాణ మండపంలోకాలేజ్ విద్యార్థుల కు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ రాష్ట్ర విభజన తరువాత మనరాష్ట్రంనకు ప్రత్యేక హోదా, జిల్లా కు రైల్వే జోన్ ఇస్తామని చెప్పారని తెలిపారు. కాని ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం చేయడం తగదనీ అన్నారు. ఏదైనా సాధించే శక్తి నేటి యువతరానికే ఉందనీ చెప్పారు. ప్రత్యేక హోదా, రైల్వే జోన్ సాదించేంత వరకు యువత పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సదస్సులో వైకాపా రాష్ట్రకార్యదర్శి వరహాలరాజు,వైకాపా విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి రాంభుక్త ప్రభాకర్ నాయుడు, జిల్లా కార్యదర్శి కొంకి వెంకటేష్, భీమిలి పట్టణ అధ్యక్షులు గరికిన కింగ్, మండల అధ్యక్షులు కొయ్య రామకృష్ణ తదిత0201రులు పాల్గొన్నారు.

# రేషన్ డిపోలకు విజన్ టెక్ మిషన్లు పంపిణీ



భీమునిపట్నం, భీమిలి తహసీల్దార్ కార్యాలయంలో చౌక ధరల దుకాణదారులకు తహసీల్దార్ గంగాధర రావు, భీమిలి మండల టీడీపీ అద్యక్షులు డి.ఎ. ఎన్. రాజు లు విజన్ టెక్ మిషన్లు అందచేశారు. ఈ సందర్బంగా డి.టి ఎల్లపు. వెంకట కోటేశ్వరరావు మాట్లాడుతూ రేషన్ డిపోలలో సరుకులు పంపిణీ చేసే సందర్భంలో మిషన్లలో తలెత్తిన సాంకేతిక కారణాల వల్ల పలు సమస్యలతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నందున, ఇక మీదట ఈ సమస్యలు రాకుండా వుండేందుకు పాత మిషన్ల ఆపి క్రొత్త విజన్ టెక్ మిషన్లు పంపిణీ చేసారు. భీమిలి మండలంలో 64 డిపోలలో ఇదివరలో 13 డిపోలకు ఇచ్చామని ఈరోజు డిపో డీలర్లకు 51టి విజన్ టెక్ మిషన్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రేషన్ డిపో డీలర్లు పాల్గొన్నారు.

## ఉమ్మలాడ సర్పంచ్ కర్రి భాస్కర్‌పై

# చర్యలు తీసుకోవాలి



అనకాపల్లి : ఉమ్మలాడ సర్పంచ్ కర్రి భాస్కరరావుపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు మొల్లేటి మురళీకృష్ణ, మొల్లేటి సత్యనారాయణ, మొల్లేటి గోవింద్, ఆర్. శివ, తదితరులు సిపిఎం పార్టీ నాయకులు బాలకృష్ణ ఆధ్వర్యంలో ఆర్డీవోకి శుక్రవారం వినతిపత్రం అందజేసారు. మేము మునగపాక మండలం ఉమ్మలాడ గ్రామానికి చెందిన నిరుపేదలం మాకు సొంత స్థలం భూములు లేక మాపూర్వికుల నుండి తరతరాలుగా సర్వే నెంబరు 36/2 లో ఇల్లు షెడ్డులు కట్టుకుని జీవిస్తున్నాము.

పశువుల పోషనంలో జీవనం సాగిస్తున్నామి, మేము ఆస్థలంలో ఉంటున్నట్లు టెన్‌వన్ అడంగల్‌లో నమోదు అయి ఉంది. మాకు విద్యుత్ కనక్షన్లు ప్రభుత్వం వారు మంజూరు చేసి ఉన్నారు,

ఈ స్థలాలపై హైకోర్టు స్టే ఆర్డర్ ఉందని , మాఇళ్లకు పట్టాలు ఇచ్చి, శాశ్వత హక్కులు కల్పించాలని కోరారు. అలాగే గ్రామ సర్పంచ్ అయిన కర్రి భాస్కరరావు మా స్థలాలు కబ్జాచేసేందుకు కుట్రపన్నుతున్నాడని, మా స్థలాలలో ఇళ్లు ఇప్పిస్తామని చెప్పి మాగ్రామంలో పేదల నుండి లక్షలాది రూపాయలు వసూలు చేసి, మా భూములు పైకి రాజకీయ అధికారాన్ని దుర్వినియోగ పరుస్తూ మమ్ములను అన్ని విదాల హింసిస్తున్నారని, ఆయన నుండి మాకు రక్షణ కల్పించాలని కోరారు.

# నర్సిపూడిలో మైనార్టీలకు కుట్టు శిక్షణా కేంద్రం

ఆలమూరు :- ఆలమూరు మండలం, నర్సిపూడిలో మైనార్టీలకు కుట్టు మిషను శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటుచేసారు. ఎ.ఎమ్.సి. ఛైర్మన్ ఈదల సత్యనారాయణమూర్తి (నల్లబాబు) శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించగా, ఈ కార్యక్రమానికి హాజరైన మైనార్టీ కార్పోరేషన్ ఈ.డి. పి.ఎస్. ప్రకాశరావు మాట్లాడుతూ మహిళా సాధికారతలో భాగంగా ప్రభుత్వం కుట్టు శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎంపిక చేసిన 40మందికి 3 నెలలు ప్రతినెల రూ. 500/- లు ఉపకారవేతనం, శిక్షణ అనంతరం రూ. 15వేలు విలువ చేసే సామాగ్రిని పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డెక్కపాటి పాప, ఎంపిటిసి లంక వెంకటరమణ, మాజీ ఎ.ఎమ్.సి. ఛైర్మన్ దునే స్వామినాయుడు, ఎ.పి.ఎమ్, మేనేజర్ టి.వెంకటలక్ష్మి, శిక్షణా నిపుణురాలు సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేటలో రైతులకు అవగాహన సదస్సు

ఆలమూరు :- మండల పరిధి నవాబుపేటలో శుక్రవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సర్పంచ్ బొక్కా గురుచంద్ర స్వరూప్ అధ్యక్షతన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి కె.వి.ఎన్. రమేష్ కుమార్ మాట్లాడుతూ వరిలో సల్పకాలిక రకాలను సాగుచేసుకున్న రైతులకు వేసవిలో మినుములు, పెసలు వేసుకోవడం మేలని ఆయన అన్నారు. మార్చి 2వవారంలో అపరాలు అందుబాటులో వుంటాయని ఆయన తెలిపారు. దోమకు ముంద దశ నివారణా చర్యగా తూటికాడ కషాయం ఎకరానికి 5 లీటర్లు చొప్పున 100 లీటర్లు నీటితో కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. తూటికాడ కషాయం వ్యవసాయ శాఖ కార్యాలయంలో అందుబాటులో వున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిఈఓలు మనోహర్, వీరవేణి, రైతులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తాం

## ఇటాలియన్ కాన్సులేట్ జనరల్ స్టిఫానియా కాన్‌స్టాంజా




విశాఖపట్నం : ఇటలీ,ఇండియా డెబ్బై ఏళ్ల అనుబంద వార్షికోత్సవం సందర్భంగా భారత్ ఇటలీ స్నేహ సంబంధాలు పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాగస్వామ్యంతో, సమిధ స్వచ్ఛంద సంస్థతో కలిసి బాలల అభివృద్ధికి, ఆర్గానిక్ వ్యవసాయానికి సహకరిస్తామని ఇటాలియన్ కాన్సులేట్ జనరల్ స్టిఫానియా కాన్‌స్టాంజా అన్నారు.

విశాఖ జిల్లాలో అనంతగిరి మండలంలోని బొర్రా పంచాయితీలోని డెక్కాపురం గ్రామంలో కేర్ అండ్ షేర్ ఇటలీ, కేర్ అండ్ షేర్ ఫౌండేషన్ ఆధ్వర్యాన మోడల్ ప్రైమరీ పాఠశాల ( ఇంగ్లీషు మీడియం) గిరిజనుల ఆరోగ్య సంరక్షణకు తాగునీటి ప్రాజెక్టును శంకుస్థాపన చేసారు. స్థానిక స్వచ్ఛంద సంస్థ సమిధ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమానికి శంకుస్థాపన కార్యక్రమం గ్రామంలో నిర్వహించారు. సుమారు 80 లక్షల వ్యంతో పాఠశాలకు మంచినీటి ప్రాజెక్టును నిర్మించడానికి శంకుస్థాపన చేసారు. భవిష్యత్‌లో ఈ పాఠశాలలో చదివే పిల్లలు పూర్తి విద్యావంతులు కావడానికి వారి కాలేజీ విద్య వరకూ సయితం సహకారం అందిస్తామని తెలిపారు.

కార్యక్రమానికి కేర్ అండ్ షేర్ ఇటలీ గ్రూప్ ప్రెసిడెంట్ టొమాసో కొరారో, డాక్టర్ లొరెంజో కెయిలి, మేరి డి లాంగా, కేర్ అండ్ షేర్ ఫౌండేషన్ అడ్వయిజర్ డాక్టర్ బాలాజీ గోపాలన్ తదితరులు పాల్గొని స్థానిక గిరిజనులను, బాలలను ఉద్దేశించి సంస్థ తరపున చేయబోయే సహాయ కార్యక్రమాల గురించి వివరించారు. ఐటిడిఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ రవి పట్టన్‌శెట్టి మాట్లాడుతూ స్మార్ట్ ఎ.పి ఫౌండేషన్, మరియు స్వచ్ఛంద సంస్థల సహకారంతో గిరిజన గ్రామాల్లో ముఖ్యంగా బాలల సంక్షేమం కోసం, బాలలందరూ చదువుకునేలా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. సమిధ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి డి. వీరభద్రరావు మాట్లాడుతూ అనేక ప్రాంతాలు సర్వే చేసిన పిదప డెక్కాపురం గ్రామంలో మోడల్ పాఠశాల మరియు మంచినీటి ప్రాజెక్టు నిర్మించతలపెట్టామన్నారు, నవంబర్ నాటికి భవనాన్ని పూర్తిగా నిర్మించి అందుబాటులోకి తెస్తామని తెలిపారు. కార్యక్రమంలో కేర్ అండ్ షేర్ ఇండియా ప్రతినిధులు స్వాతి, కళామణి ,స్థానిక సర్పంచ్ డి. సుందరమ్మ, స్థానిక ఎమ్మార్వో, ఎమ్డీవో, ఎంఈవో తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిధులకు థింసా నృత్యంతో స్వాగతం పలికారు. బాలబాలికలు ప్రదర్శించిన నృత్య కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో భాగంగా యాభైమంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, స్టేషనరీ అందజేసారు.

